మనకు లభించే చిన్న
అవకాశాలే భవిష్యత్తులో
ఉన్నత శిఖరాల్ని
చేరుస్తాయి
- బెంజమిన్ ఫ్రాంక్లిన్

Truth of News
PRGI Reg No: APTEL/26/A4781
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్: మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

అన్నమయ్య జిల్లా | సంపుటి: 03 | సంచిక : 17 | బుధవారం 26 ఆగస్టు 2026 | పేజీలు : 8 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi

## కులగణనలో ఓపెన్ ఎండెడ్ విధానాన్ని మార్చాలి



- డిజిటల్ డిక్షనరీలు, ఎన్సైక్లోపీడియాలను శోధించడం
- స్థానిక ప్రభుత్వ సేవలను పొందడం
- స్థానిక వార్తా సబ్స్క్రిప్షన్‌లను ఎంచుకోవడం కులాల పేర్లతో కూడిన డ్రాప్‌డౌన్ జాబితాను అందుబాటులోకి తేవాలి
- ప్రధాని మోడీకి రాహుల్, ఖర్గే సంయుక్త లేఖ

న్యూఢిల్లీ - సూర్య వాస్తవం

కులగణనలో వివరాల సేకరణ విధానంపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, రాజ్య సభ ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే అభ్యంతరం వ్యక్తంచేశారు. ఈ మేరకు మంగళవారం ప్రధాని మోడీకి ఇద్దరూ సంయుక్తంగా లేఖ రాశారు. ప్రస్తుతం ప్రతిపాదించిన 'ఓపెన్ ఎండెడ్' విధానాన్ని - మిగతా 2లో..

## టీఎంసీ రెబల్ ఎంపీలకు సుప్రీంకోర్టు నోటీసులు

- టీఎంసీకి చెందిన 20 మంది రెబల్ ఎంపీలకు సుప్రీంకోర్టు నోటీసులు
- అనర్హత పిటిషన్లపై స్పీకర్ నిర్ణయం తీసుకోవడంలో జాప్యంపై పిటిషన్
- నిర్ణీత గడువులోగా ప్రక్రియ పూర్తి చేయడం ముఖ్యమన్న ధర్మాసనం
- తమది విలీనమేనని వాదిస్తున్న రెబల్ ఎంపీల వర్గం



న్యూఢిల్లీ - సూర్యవాస్తవం

తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) పార్టీకి చెందిన 20 మంది రెబల్ ఎంపీలకు సుప్రీంకోర్టు మంగళవారం నోటీసులు జారీ చేసింది. వారిపై అనర్హత వేటు వేయాలని కోరుతూ లోక్‌సభ స్పీకర్‌కు సమర్పించిన పిటిషన్లపై నిర్ణయం తీసుకోవడంలో - మిగతా 2లో..



## నూతన కమిటీలను ప్రకటించిన కాక్రోచ్ జనతా పార్టీ

హైదరాబాద్- సూర్య వాస్తవం

కాక్రోచ్ జనతా పార్టీ తన సంస్థాగత విస్తరణలో భాగంగా కొత్త నియామకాలు చేపట్టింది. పార్టీ సంస్థాగత వ్యవస్థను - మిగతా 2లో..



## గోదావరి పుష్కరాల ఏర్పాట్లు అద్భుతంగా ఉండాలి!

- గోదావరి పుష్కరాల పనుల పురోగతిపై సీఎం చంద్రబాబు సమీక్ష
- వచ్చే ఏడాది జూన్ 26 నుంచి 12 రోజుల పాటు పుష్కరాల నిర్వహణ
- రూ.4,026 కోట్ల అంచనాతో 4,932 పనుల పురోగతిపై చర్చ
- భక్తులకు ప్రపంచస్థాయి వసతులు కల్పించాలని అధికారులకు ఆదేశం
- పుష్కరాల నిర్వహణలో స్థానిక ప్రజల భాగస్వామ్యం పెంచాలని సూచన

2



## సుజ్లాన్ రాకతో పెరిగిన ఏపీ రెన్యువబుల్ ఎనర్జీ

- పవన విద్యుత్ రంగంలో సుజ్లాన్‌కు ప్రపంచ ఖ్యాతి
- 175 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యమే లక్ష్యం
- ఏపీ వ్యాప్తంగా గ్రీన్ ఎనర్జీలో 22 క్లస్టర్లను అభివృద్ధి చేస్తున్నాం
- ఏపీ-సుజ్లాన్ భాగస్వామ్యంతో 12వేల మంది యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ
- అనంతపురం అంటే కియా కార్లు, ఫైటర్ జెట్లు, సుజ్లాన్ రెన్యువబుల్ ఎనర్జీ
- రాయదుర్గం నియోజకవర్గంలో సుజ్లాన్ విండ్ ఎనర్జీ ప్రాజెక్టులకు శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి లోకేష్



రాయదుర్గం- సూర్య వాస్తవం :

పునరుత్పాదక ఇంధన రంగంలో ఏపీని నంబర్ వన్‌గా నిలబెట్టడమే మన లక్ష్యమని, సుజ్లాన్ పవన విద్యుత్ ప్రాజెక్ట్ ఏపీ నూతన అధ్యాయానికి నాంది అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గం కణేకల్లు మండలం హులికెర వద్ద సుజ్లాన్ విండ్ ఎనర్జీ ప్రాజెక్టులకు శంకుస్థాపన అనంతరం నిర్వహించిన సభలో మంత్రి మాట్లాడుతూ.. ఈ రోజు అనంతపురం జిల్లాలో మీ అందరి మధ్య ఉండటం ఎంతో - మిగతా 2లో..



## స్థానిక ఎన్నికలు స్వేచ్ఛగా జరిగితే వైసీపీదే విజయం

- స్థానిక ఎన్నికలు కేవలం గెలుపోటములకు మాత్రమే సంబంధించినవి కావన్న జగన్
- క్షేత్రస్థాయిలో శ్రమిస్తున్న కార్యకర్తలకు అండగా నిలబడాల్సిన సమయమని వ్యాఖ్య
- కుటుంబ సభ్యులను బరిలోకి దించేందుకు వెనుకాడవద్దని పిలుపు
- పోటీలు లేకుండా ఏకగ్రీవాలకు తావు ఇవ్వకూడదని హెచ్చరిక
- పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని వ్యాఖ్య

అమరావతి- సూర్య వాస్తవం :

స్థానిక సంస్థల ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్ష పాతంగా జరిగితే కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలు స్పష్టమైన తీర్పు ఇస్తారని వైసీపీ అధినేత జగన్ ధీమా వ్యక్తం చేశారు. పార్టీ ముఖ్యనేతలతో ఈరోజు నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని, రాబోయే స్థానిక ఎన్నికలపై దిశానిర్దేశం చేస్తూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు.ఈ ఎన్నికలు కేవలం గెలుపోటములకు సంబంధించినవి మాత్రమే కావని... క్షేత్రస్థాయిలో పార్టీ కోసం - మిగతా 2లో..

## ఎన్డీఏ డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్ ప్రభుత్వంతోనే అభివృద్ధి

- సీఎం చంద్రబాబు
- ఏపీలో జాతీయ రహదారికి రూ. 840 కోట్లు మంజూరు చేసిన కేంద్రం
- కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి కృతజ్ఞతలు తెలిపిన ముఖ్యమంత్రి
- పోలవరం, గోదావరి ఘాట్లకు మెరుగుపడనున్న కనెక్టివిటీ
- రైతులు, భక్తులకు లబ్ధి చేకూరుస్తుందని హర్షం



అమరావతి- సూర్య వాస్తవం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ముందుకు సాగుతున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్రంలోని కీలకమైన జాతీయ రహదారి అభివృద్ధికి కేంద్రం నిధులు మంజూరు - మిగతా 2లో..

## మూసీ ప్రాజెక్టు కోసం భూసేకరణ వేగవంతం చేయండి

- ల్యాండ్ ఫూలింగ్ పై స్పష్టమైన విధానం రూపొందించండి
- సమీక్షా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్- సూర్య వాస్తవం

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మూసీ ప్రాజెక్టు కోసం భూసేకరణను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులను ఆదేశించారు. ల్యాండ్ ఫూలింగ్ పై స్పష్టమైన విధానాన్ని రూపొందించాలని ఆయన వారికి సూచించారు. మంగళవారం హైదరాబాద్ లోని ఎంసీఆర్ హెచ్ఆర్డీలో మూసీ ప్రాజెక్టు, ఆ నది ప్రక్షాళనపై సీఎం ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎఫ్టీఎల్, బఫర్ జోన్, అసైన్డ్ భూముల సేకరణ తదితర అంశాలపై స్పష్టమైన - మిగతా 2లో..

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

## కులగణనలో ఓపెన్ ఎండెడ్ విధానాన్ని మార్చాలి

(మొదటిపేజీ తరువాయి)

మార్చి, కులాల పేర్లతో కూడిన డ్రాప్‌డౌన్ జాబితాను అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ప్రస్తుత విధానంలో వ్యక్తులు తమ కులం పేరును ఎలా చెబితే అలా నమోదు చేస్తారని పేర్కొన్నారు. ఒకే కులానికి ప్రాంతాలను బట్టి వేర్వేరు పేర్లు, ఉపకులాలు, భాషా రూపాలు ఉండే అవకాశం ఉందని వివరించారు. దీంతో ఒకే కులానికి చెందినవారి వివరాలు వేర్వేరు పేర్లతో నమోదైతే.. ఆ కులం వేలాది ఎంట్రీలుగా విడిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తంచేశారు. ఇలా జరిగితే కులాల జనాభాపై కచ్చితమైన సమాచారం లభించదని పేర్కొన్నారు. ఫలితంగా వెనుకబడిన, అత్యంత వెనుకబడిన, ఇతర అణగారిన వర్గాల స్థితిగతులపై సరైన అంచనా సాధ్యం కాదని వివరించారు. విద్య, ఉద్యోగాలు, సంక్షేమ పథకాలు, సామాజిక న్యాయానికి సంబంధించిన నిర్ణయాలపై దీని ప్రభావం పడుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా దేశంలో ఓబీసీల వాస్తవ జనాభా ఎంత అన్నది కూడా తేలకపోవచ్చని కాంగ్రెస్ నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. కులగణనలో 'బ్యాక్‌వర్డ్ క్లాస్' అనే పదం చేర్చలేదని లేఖలో ప్రస్తావించారు. కులాల పేర్లతో డ్రాప్‌డౌన్ జాబితా రూపొందించాలని వారు సూచించారు. ఎస్సీ, ఎస్టీల గణనలో ఇదే విధానాన్ని అనుసరిస్తున్నారని గుర్తు చేశారు. సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన వర్గాల ప్రభుత్వ జాబితాలు, ఆంత్రోపాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా వివరాల ఆధారంగా ఈ జాబితాను రూపొందించవచ్చని వివరించారు. తెలంగాణ, బీహార్ కుల సర్వే ల్లోనూ ఇదే విధానాన్ని అనుసరించినట్టు పేర్కొన్నారు. ప్రస్తుత ప్రశ్నావళిని రద్దుచేసి, రాజకీయ పార్టీలు, నిపుణులు, ప్రజలతో సంప్రదింపులు జరిపిన తరువాత కొత్త ప్రశ్నావళిని రూపొందించాలని కోరారు.

## టీఎంసీ రెబల్ ఎంపీలకు సుప్రీంకోర్టు నోటీసులు

(మొదటిపేజీ తరువాయి)

జాప్యం జరుగుతోందని, ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని కోరుతూ టీఎంసీ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ ఈ పిటిషన్ దాఖలు చేశారు. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చి, జస్టిస్ విపుల్ ఎం. పంచోలిలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది. స్పీకర్ తరఫున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, అనర్హత పిటిషన్లపై స్పీకర్ ఇప్పటికే నోటీసులు జారీ చేశారని కోర్టుకు వివరించారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ, "కేవలం నోటీసులు జారీ చేయడం మాత్రమే సరిపోదు, నిర్దిష్ట కాలపరిమితిలోగా విచారణ ప్రక్రియను పూర్తి చేయడం ముఖ్యం" అని వ్యాఖ్యానించింది. స్పీకర్‌కు కూడా నోటీసులు జారీ చేస్తామని ధర్మాసనం తొలుత పేర్కొన్నప్పటికీ, తుషార్ మెహతా అభ్యర్థన మేరకు ఆ నిర్ణయాన్ని ఉపసంహరించుకుంది. టీఎంసీకి చెందిన 20 మంది లోక్‌సభ ఎంపీలు ఇటీవల త్రిపురకు చెందిన నేషనల్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియాలో విలీనమయ్యామని ప్రకటించి, ఎన్డీయే కూటమిలో చేరారు. ఈ నేపథ్యంలో పార్లమెంటులో ప్రస్తుతం వారిని ప్రత్యేక వర్గంగా పరిగణిస్తున్నారు.

అయితే, టీఎంసీ గుర్తుపై గెలుపొందిన ఈ ఎంపీలు మరో పార్టీలో చేరడం ద్వారా స్వచ్ఛందంగా పార్టీ సభ్యత్వాన్ని వదులుకున్నారని, తద్వారా వారిపై ఫిరాయింపుల నిరోధక చట్టం కింద అనర్హత వేటు వేయాలని టీఎంసీ వాదిస్తోంది. మరోవైపు, తమది నిబంధనల ప్రకారం చెల్లుబాటు అయ్యే విలీనమేనని రెబల్ ఎంపీల వర్గం స్పష్టం చేస్తోంది.

## మూసీ ప్రాజెక్టు కోసం భూసేకరణ వేగవంతం చేయండి

(మొదటిపేజీ తరువాయి)

విధానాన్ని రూపొందించి సమర్పించాలంటూ ఆదేశించారు. ఇదే సమయంలో న్యాయపరమైన చిక్కులు రాకుండా చూసుకోవాలని దిశా నిర్దేశం చేశారు. మూసీ ప్రాజెక్టు ఫేజ్ 2కు వీలైనంత త్వరగా టెండర్లు పిలవాలని కోరారు. ప్రాజెక్టుల నిర్మాణానికి అతి తక్కువ వడ్డీకి రుణాలిచ్చే సంస్థలపై మున్సిపల్ కమిషనర్లు దృష్టి సారించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. టీడీఆర్ పై ప్రతి వారం సమీక్ష నిర్వహించాలన్నారు. మంచిరేవుల ఓంకారేశ్వర స్వామి ఆలయ టెండర్లను తక్షణమే పిలవాలంటూ సూచించారు. కొత్వాల్ గూడలోని బర్డ్స్ పార్కుకు మరింత ప్రచారం కల్పించాలని సీఎం ఆదేశించారు. సమీక్షలో సీఎం కార్యదర్శి మాణిక్ రాజ్, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫ్ రాజ్ అహ్మద్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ తదితరులు పాల్గొన్నారు.

**సీఎంను కలిసిన పుల్లెల గోపీచంద్**

ప్రముఖ బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్, క్రీడాకారులు గాయత్రి గోపీచంద్, త్రిషా జాలీ....సీఎం రేవంత్ రెడ్డిని బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల జరిగిన బ్యాడ్మింటన్ వరల్డ్ ఛాంపియన్ షిప్స్ మహిళల డబుల్స్ లో గాయత్రి గోపీచంద్, త్రిషా జాలీ కాంస్య పతకం సాధించారు. ఈ నేపథ్యంలో వారిద్దరని సీఎం అభినందించారు. కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు, బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పివివి లక్ష్మి కూడా పాల్గొన్నారు.

**ప్రవక్త బోధించిన జీవన విధానం ఆదర్శప్రాయం**

మిలాద్ ఉన్ నబీ పండుగ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ముస్లీం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. మహమ్మద్ ప్రవక్త బోధించిన శాంతి, ప్రేమ, సోదరభావం, కరుణ, మానవత్వం, క్రమబద్ధమైన జీవన విధానం నేటి సమాజానికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ఆయన సందేశాలు ప్రపంచ శాంతి, సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయన్నారు.

## నూతన కమిటీలను ప్రకటించిన కాక్రోచ్ జనతా పార్టీ

(మొదటిపేజీ తరువాయి)

బలోపేతం చేసేందుకు ఒక సంయుక్త కార్యదర్శి (సంస్థాగత వ్యవహారాలు), ఐదుగురు సంయుక్త కార్యదర్శులు, ఇద్దరు జాతీయ అధికార ప్రతినిధులు, జోనల్ కమిటీలను జజీూ ప్రకటించింది. రేఖా శర్మ, అక్షయ్ షిండే, ప్రేమ్ ఆకాష్, అనం ఉజ్జామా, బాలకృష్ణ శుక్లా సంయుక్త కార్యదర్శులుగా, సుధీర్ సాంగ్వాన్, సిద్ధాంత్ భరద్వాజ్‌లు జాతీయ ప్రతి నిధులుగా ఎంపికయ్యారు. క్షేత్రస్థాయి కార్యకలాపాల సమన్వయం కోసం నార్త్, ఈస్ట్, వెస్ట్ జోన్‌లకు ప్రత్యేక కోఆర్డినేషన్ కమిటీలను ఏర్పాటు చేశారు.

## స్థానిక ఎన్నికలు స్వేచ్ఛగా జరిగితే వైసీపీదే విజయం

(మొదటిపేజీ తరువాయి)

శ్రమిస్తున్న కార్యకర్తలకు అండగా నిలబడాల్సిన కీలక సమయమని జగన్ పేర్కొన్నారు. గతంలో జరిగిన ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపాలిటీ ఎన్నికల్లో అధికార దుర్వినియోగం, దౌర్జన్యాలు చూశామన్న ఆయన.. ఈసారి ప్రతి స్థానంలోనూ సమర్థులైన, బలమైన అభ్యర్థులను పోటీకి దింపాలని సూచించారు. అవసరమైతే నాయకులు తమ కుటుంబ సభ్యులను సైతం బరిలోకి దించేందుకు వెనకాడకూడదని పిలుపునిచ్చారు. ఏ నియోజకవర్గంలోనూ పోటీ లేకుండా ఏకగ్రీవాలకు తావు ఇవ్వకూడదని... ఒకవేళ ఎక్కడైనా ఏకగ్రీవాలు జరిగితే అక్కడి కో-ఆర్డినేటర్లు భవిష్యత్తులో అసెంబ్లీ అభ్యర్థులుగా కొనసాగలేరని హెచ్చరించారు.

పార్టీ కేడర్ బలోపేతం కోసం 14 నుంచి 15 లక్షల క్యూఆర్ కోడ్ ఆధారిత గుర్తింపు కార్డులు సిద్ధమయ్యాయని... సెప్టెంబరు 5 నుంచి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయి సమావేశాలు నిర్వహించి వీటిని పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. 'వెన్నుపోటు పార్టీ -- వెన్నుపోటు పాలన' అనే నినాదంతో గ్రామ స్థాయిలో వైసీపీ - కూటమి పాలన మధ్య ఉన్న వ్యత్యాసాన్ని వివరిస్తూ ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలను రక్షించుకోవడానికి నియోజకవర్గ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు లీగల్, మీడియా సెల్స్‌ను బలోపేతం చేయాలని... అవసరమైతే కేసులు హైకోర్టు వరకు తీసుకెళ్లేలా సమన్వయ వ్యవస్థ ఉండాలని తెలిపారు. అలాగే సోషల్ మీడియాను పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని, 'జగన్ 2.0 సూపర్ యాప్', యూట్యూబ్, ఎక్స్ వంటి వేదికల ద్వారా నిజాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని కోరుతూ, రాజకీయ ఒత్తిళ్లతో చట్టవిరుద్ధంగా వ్యవహరించే అధికారుల పేర్లను డిజిటల్ బుక్‌లో నమోదు చేసి, భవిష్యత్తులో చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నాయకులు తమ ఈగోలను పక్కనపెట్టి, రాబోయే 60-70 రోజులు నియోజకవర్గాల్లోనే ఉంటూ స్థానిక ఎన్నికల్లో పార్టీ విజయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## గోదావరి పుష్కరాల ఏర్పాట్లు అద్భుతంగా ఉండాలి!

(మొదటిపేజీ తరువాయి)

వచ్చే ఏడాది జరగనున్న గోదావరి పుష్కరాలను చరిత్రలో నిలిచిపోయేలా అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. దేశ, విదేశాల నుంచి తరలివచ్చే లక్షలాది మంది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రపంచస్థాయి ప్రమాణాలతో ఏర్పాట్లు చేయాలని ఆయన స్పష్టం చేశారు. పుష్కరాల పనుల పురోగతిపై సచివాలయంలో మంత్రులు, ఉన్నతాధికారులతో ఆయన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, 2025 జూన్ 26 నుంచి జూలై 7 వరకు 12 రోజుల పాటు జరిగే ఈ మహా వేడుకలను విజయవంతం చేసేందుకు ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. రవాణా, పారిశుద్ధ్యం, నిరంతరాయ తాగునీటి సరఫరా, వైద్య సేవలు, భద్రత, వసతి కల్పనలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. పుష్కరాల నిర్వహణ అనేది కేవలం ప్రభుత్వ కార్యక్రమంలా కాకుండా, స్థానిక ప్రజలను భాగస్వాములను చేయడం ద్వారా ఒక ప్రజా ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. పుష్కరాల కోసం రూ.4,026 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన 4,932 పనుల పురోగతిని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఘాట్ల నిర్మాణం, రహదారుల విస్తరణ, ఇతర మౌలిక వసతుల పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని చంద్రబాబు ఆదేశించారు. పనుల నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, పారదర్శకంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, బీసీ జనార్ధన్ రెడ్డి, వై సత్యకుమార్ యాదవ్, గోదావరి పుష్కరాల ప్రత్యేకాధికారి, పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్ కుమార్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సుజ్లాన్ రాకతో పెరిగిన ఏపీ రెన్యువబుల్ ఎనర్జీ

(మొదటిపేజీ తరువాయి)

ఆనందంగా ఉంది. ఈ రోజు ఆంధ్రప్రదేశ్ నూతన అధ్యాయానికి నాంది. ఈ రోజు సుజ్లాన్, ఏపీ మధ్య రెండు దశాబ్దాలకు పైగా కొనసాగుతున్న బంధాన్ని పునరుద్ధరించుకునే సందర్భం కూడా. సుజ్లాన్ తొలినాళ్లలోనే ఏపీకి వచ్చి, తయారీ సామర్థ్యాన్ని అభివృద్ధి చేసి, బలమైన విండ్ ఎనర్జీ ఎకో సిస్టమ్ నిర్మించింది. సుజ్లాన్ గురించి మాట్లాడేటప్పుడు దివంగత తులసి తంతి గారిని మనం స్మరించుకోవాలి. స్వచ్ఛ ఇంధనం ప్రపంచ ప్రాధాన్యతగా మారకముందే ఆయన పునరుత్పాదక ఇంధనంపై నమ్మకం ఉంచారు. ఆయన ఆలోచన చాలా సింపుల్. భారతదేశ ఆర్థిక స్వావలంబనకు ఇంధన స్వావలంబన అత్యంత అవస రం. ఆ దార్శనికతకు అనంతపురంలోనే బలమైన పునాది పడింది.

**అనంతలో 1,260 మెగావాట్ల సామర్థ్యం సుజ్లాన్ సొంతం**

2019-24 మధ్య రాష్ట్రంలో పవన విద్యుత్ అభివృద్ధి దాదాపుగా నిలిచిపోయింది. కేవలం 6 మెగావాట్ల పవన విద్యుత్ సామర్థ్యం మాత్రమే అదనంగా చేరింది. నేడు అనంతపురంలోని సుజ్లాన్ యూనిట్‌కు ఏడాదికి సుమారు 1,260 మెగావాట్ల తయారీ సామర్థ్యం ఉంది. ప్రత్యక్షంగా సుమారు 1,200 మందికి ఉపాధి కల్పిస్తోంది. వారిలో 70 శాతానికి పైగా స్థానికులే. ఏపీ వ్యాప్తంగా సుజ్లాన్ ఇప్పటికే 2 వేలకు పైగా గ్రీన్ ఉద్యోగాలను సృష్టించింది. పారిశ్రామికీకరణ అంటే ఇలాగే ఉండాలి. ఒక జిల్లాకు పెట్టుబడులు రావాలి. ఆ జిల్లాలో తయారీ రంగం అభివృద్ధి చెందాలి. ఆ జిల్లాలో నైపుణ్యాలు పెరగాలి. యువతకు వారి సొంత జిల్లాలోనే ఉద్యోగాలు లభించాలి.

**విండ్ ఎనర్జీ రంగంలో మన దేశం సత్తా చాటింది సుజ్లాన్**

భారతదేశ పవన విద్యుత్ రంగాన్ని ప్రపంచ పటంలో నిలిపిన సంస్థల్లో సుజ్లాన్ ఒకటి. పట్టుదల, పునరుద్ధరణ సామర్థ్యంతో సుజ్లాన్ సంస్థ అత్యున్నత విజయాలను చూసింది. అత్యంత క్లిష్టమైన పరిస్థితులను కూడా ఎదుర్కొంది. అయినప్పటికీ సుజ్లాన్ ఎప్పుడూ కనుమరుగుకాలేదు. ఎందుకంటే నిబద్ధతతో కూడిన ఈ సంస్కృతిని తులసి తంతి గారు ఏర్పరచగా, ప్రస్తుత నాయకత్వం దానిని ముందుకు తీసుకెళ్లింది.

**రూ.10వేల కోట్ల పెట్టుబడి, 4వేలకు పైగా ఉద్యోగాల కల్పన**

ఈ రోజు మనం ముందుకు తీసుకెళ్తున్న ప్రాజెక్టులు మొత్తం 1,325 మెగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యం. సుమారు రూ.10వేల కోట్ల పెట్టుబడి, 4 వేలకు పైగా ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలను తీసుకురానున్నాయి. మనం నిర్మించే ప్రతి మెగావాట్ చివరికి మన యువతకు అవకాశంగా మారాలి. ఏపీలో సుజ్లాన్‌కు ఇప్పటికే సుమారు 1,600 మెగావాట్ల స్థాపిత సామర్థ్యం ఉంది. మరో 2,700 మెగావాట్లు అభివృద్ధి, నిర్మాణ దశలో ఉన్నాయి. అనంతపురం ప్రాంతంలో సుమారు 1,300 మెగావాట్ల కొత్త పవన విద్యుత్ ప్రాజెక్టులు అభివృద్ధి దశలో ఉన్నాయి.

**సౌర, పవన విద్యుత్, నిల్వ సాంకేతికతలు కలిసి పనిచేయాలి**

ఆంధ్రప్రదేశ్‌కు పవన విద్యుత్ భవిష్యత్ ఇంధన మిశ్రమంలో కీలక భాగం. భారతదేశంలో సూర్యరశ్మి సమృద్ధిగా ఉంది. పగటి సమయంలో సౌర విద్యుత్ కీలక పాత్ర పోషిస్తుంది. కానీ ప్రతి సాయంత్రం సూర్యుడు అస్తమిస్తాడు. మన ఆర్థిక వ్యవస్థ మాత్రం ఆగదు. సాయంత్రం 6 గంటలకైనా మన ఇళ్లకు విద్యుత్ అవసరం ఉంటుంది. మన పరిశ్రమలు పనిచేస్తూనే ఉంటాయి. మన ఆసుపత్రులు పనిచేస్తూనే ఉంటాయి. మన డేటా సెంటర్లు ప్రతి క్షణం సమాచారాన్ని ప్రాసెస్ చేస్తూనే ఉంటాయి. అందుకే సౌర, పవన విద్యుత్, నిల్వ సాంకేతికతలు కలిసి పనిచేయాలి. ఆంధ్రప్రదేశ్ దేశంలోని అతిపెద్ద డేటా సెంటర్ పర్యావరణ వ్యవస్థల్లో ఒకదాన్ని నిర్మిస్తున్నందున ఇది మరింత కీలకంగా మారుతోంది. మేం 6.5 గిగావాట్ల డేటా సెంటర్ సామర్థ్యాన్ని అభివృద్ధి చేస్తున్నాం. ఈ డిజిటల్ మౌలిక వసతులకు అవసరమైన విద్యుత్‌ను అందించేందుకు సుమారు 25 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన అవకాశాన్ని సృష్టించవచ్చు.

**175 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యం లక్ష్యం**

మా విజన్ కేవలం విద్యుత్‌తో ఆగిపోదు. క్లీన్ ఎనర్జీని గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియాగా మార్చాలని మేం కోరుకుంటున్నాం. గ్రీన్ డేటా సెంటర్ల ద్వారా ూ× ఆర్థిక వ్యవస్థకు విద్యుత్ అందించాలని కోరుకుంటున్నాం. చివరికి క్లీన్ ఎనర్జీకి సౌది అరేబియాగా ఏపీని తీర్చిదిద్దాలన్నదే మా అంతిమ లక్ష్యం. వివిధ రూపాల్లో స్వచ్ఛ ఇంధనాన్ని ప్రపంచానికి ఎగుమతి చేయగల రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దాలి. మనకు పునరుత్పాదక ఇంధన సామర్థ్యం ఉంది. సుదీర్ఘ సముద్ర తీరం ఉంది. ఓడరేవులు ఉన్నాయి. ఇండస్ట్రియల్ ల్యాండ్ ఉంది. మెరుగైన కనెక్టివిటీ ఉంది. నైపుణ్యం కలిగిన మానవ వనరులు ఉన్నాయి. ఈ ప్రయోజనాలన్నింటినీ ఒకచోటకు తీసుకురావడానికి అవసరమైన పాలసీ ఎన్విరాన్ మెంట్ ను మేం సృష్టిస్తున్నాం. రాష్ట్ర స్థాయిలో 175 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఈ లక్ష్యాన్ని సాధించడంలో సుజ్లాన్ వంటి సంస్థలు కీలక పాత్ర పోషించనున్నాయి.

**రాష్ట్రవ్యాప్తంగా 22 క్లస్టర్లను అభివృద్ధి చేస్తున్నాం**

పూర్తిస్థాయి ఇండస్ట్రియల్ ఎకోసిస్టమ్ నిర్మాణంలో భాగంగా ఎనర్జీ, డేటా సెంటర్లు, ఎలక్ట్రానిక్స్, ఫార్మాస్యూటికల్స్, ఆటోమొబైల్, కెమికల్స్, ఫిషరీస్, ఆక్వాకల్చర్, మ్యానుఫ్యాక్చరింగ్ వంటి అధిక వృద్ధి రంగాల్లో 22 పారిశ్రామిక క్లస్టర్ల ఏర్పాటు దిశగా ముందుకు వెళ్తున్నాం. క్లస్టర్లు ఎందుకంటే.. కంపెనీలు ఒంటరిగా పెట్టుబడులు పెట్టవు. అవి ఎకోసిస్టమ్ లో పెట్టుబడులు పెడతాయి. అందుకే మా విధానం చాలా సులభం. కేవలం ఒక కంపెనీని తీసుకురావడం కాదు.. ఆ కంపెనీ చుట్టూ పూర్తి ఎకోసిస్టమ్ ను నిర్మించాలి. ఒక కంపెనీ సప్లయర్స్ ను తీసుకొస్తుంది. సప్లయర్స్ మరిన్ని కంపెనీలను తీసుకొస్తారు. కంపెనీలు ఉద్యోగాలను సృష్టిస్తాయి. ఉద్యోగాలు స్థానిక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తాయి. దీంతో పెద్దఎత్తున పెట్టుబడులు తరలివస్తాయి.

**ఏపీ-సుజ్లాన్ భాగస్వామ్యంతో 12వేల మంది యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ**

ఈ భాగస్వామ్యంలో గర్వంగా అనిపించే మరో అంశం నైపుణ్యాభివృద్ధి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, సుజ్లాన్ కలిసి 12వేల మంది యువతకు, అందులో 25 శాతం మహిళలకు ప్రాతినిధ్యం ఉండేలా గ్రీన్ ఎనర్జీ ఉద్యోగాల కోసం శిక్షణ అందిస్తున్నాయి. ఉరవకొండ, విజయవాడలోని స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు పునరుత్పాదక ఇంధన రంగానికి అవసరమైన ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులను సిద్ధం చేస్తున్నాయి. రేపటి కంపెనీలు నైపుణ్యం ఉన్న ప్రాంతాలకే వస్తాయి. ఆ అవకాశాలను అందిపుచ్చుకునేందుకు ఆంధ్రప్రదేశ్ యువత సిద్ధంగా ఉండేలా చూడటం మన బాధ్యత. భారతదేశ స్వచ్ఛ ఇంధన భవిష్యత్తు కోసం శిక్షణ పొందుతున్న యువ ఇంజనీర్లు, సాంకేతిక నిపుణుల ద్వారా స్వర్గీయ తులసి తంతి గారి వారసత్వం మరోసారి కొనసాగుతోంది.

**అనంతపురం కొత్త కేరాఫ్ అడ్రస్ ఇదే..**

అనంతపురం జిల్లా అంటే కియా కార్లు, ఫైటర్ జెట్లు, సుజ్లాన్ రెన్యూవబుల్ ఎనర్జీ. ఒకప్పుడు అనంతపురం జిల్లా నుంచి యువత ఉపాధి, ఉద్యోగాల కోసం ఇతర రాష్ట్రాలకు, ఇతర జిల్లాలకు వెళ్లేవారు. ఇప్పుడు ఆ రోజులు పోయాయి. ఇతర ప్రాంతాల వాళ్లు ఉద్యోగాలు వెతుక్కుంటూ అనంతపురం జిల్లాకు వచ్చే రోజులు వచ్చాయి. ఇదంతా మన ఏపీ బ్రాండ్, విజనరీ ముఖ్యమంత్రి చంద్రబాబు గారి వల్లే సాధ్యమైంది.

**20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యం**

ఒక్క కియా పరిశ్రమ ఎన్ని కుటుంబాల్లో వెలుగు నింపిందో నేను పాదయాత్రలో స్వయంగా చూశాను. అప్పుడే 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలి అనే లక్ష్యంగా పెట్టుకున్నాను. ప్రపంచమంతా తిరిగి కంపెనీలను తీసుకువస్తున్నాం. మన గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారు కూడా మన రాష్ట్రానికి కంపెనీలను తీసుకురావడానికి సహకరిస్తున్నారు. కంపెనీలను తీసుకురావడం మా బాధ్యత.

ఆ అవకాశాలను అందిపుచ్చుకోవడం యువత బాధ్యత. మీ పని తీరుబట్టే మరిన్ని కంపెనీలు ఏపీకి వస్తాయి. అందుకే నైపుణ్యాలకు ప్రాధాన్యత ఇస్తున్నాం. పరిశ్రమలతో నేరుగా అనుసంధానం చేసి, యువతకు అవసరమైన నైపుణ్యాలను నేర్పించాలని కోరుతున్నాం.

**మన భవిష్యత్ మనమే నిర్మించుకుందాం**

ప్రభుత్వం, పరిశ్రమలు, యువత కలిసి పనిచేసినప్పుడు ఎంత అద్భుత ఫలితాలు వస్తాయో మనం చూస్తున్నాం. పరిశ్రమలు పెట్టుబడులు, సాంకేతికతను తీసుకువస్తాయి.

మన యువత ప్రతిభను, ఆశయాలను తీసుకువస్తారు. మనమంతా కలిసి అభివృద్ధిని సృష్టిస్తాం. ఏపీపై విశ్వాసం ఉంచిన గిరీష్ తంతి, అజయ్ కపూర్‌కు, మొత్తం సుజ్లాన్ బృందానికి ధన్యవాదాలు. ఈ రోజు మనం కేవలం పవన విద్యుత్ ప్రాజెక్టులకు భూమిపూజ చేయడం లేదు. ఇంధనం, తయారీ, సాంకేతికత, ప్రతిభ ఆధారంగా నిర్మించబోయే కొత్త పారిశ్రామిక ఆంధ్రప్రదేశ్‌కు పునాది వేస్తున్నాం. భవిష్యత్తు కోసం మనం ఎదురుచూడబోం. స్వచ్ఛ ఇంధనం, కొత్త పరిశ్రమలు, కొత్త ఉద్యోగాలు, కొత్త నైపుణ్యాలతో భవిష్యత్తును మనమే నిర్మించబోతున్నాం అని మంత్రి చెప్పారు.

# పేదలకి అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి

## - చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి



**డోన్- సూర్య వాస్తవం :** డోన్ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంర్ఫ్) ద్వారా మంజూరైన మొత్తం రూ. 25,00,000 (అక్షరాలా ఇరవై ఐదు లక్షల రూపాయల )విలువైన చెక్కులను కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఆరోగ్య చికిత్సలు, అత్యవసర వైద్య అవసరాలు, ప్రమాదాలు ఇతర సంక్షేమ కారణాల నిమిత్తం పేద మధ్యతరగతి కుటుంబాలకు ఈ ఆర్థిక సహాయం ఎంతో ఉపశమనం కలిగించిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అవసరంలో ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అండగా నిలుస్తుందన్న దానికి ఇది నిదర్శనమని ఎమ్మెల్యే అన్నారు.భవిష్యత్తులో కూడా అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సాయం అందేలా తగిన చర్యలు తీసుకుంటామని, ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ ఎన్నికలపై దిశా నిర్దేశం చేసిన ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి



**డోన్ – సూర్య వాస్తవం :** డోన్ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో డోన్ పట్టణానికి చెందిన నాయకులు కార్యకర్తలు క్లస్టర్ ఇంచార్జీలు బూత్ ఇంచార్జీలు యూనిట్ ఇంచార్జీలతో డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి మున్సిపల్ ఎన్నికల సన్నాహకాలు పార్టీ కార్యాచరణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న మున్సిపల్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో మరింత చురుకుగా పనిచేయాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ప్రతి బూత్‌లో పార్టీ బలోపేతానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని తెలిపారు.ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ఇంటింటికీ చేరుకోవాలని పార్టీపై ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని మరింత పెంపొందించేలా పనిచేయాలని పిలుపునిచ్చారు. నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తే మున్సిపల్ ఎన్నికల్లో ఘన విజయం సాధిస్తుందని ఎమ్మెల్యే విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డోన్ మున్సిపాలిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# జోగి రమేష్ బీసీ కార్డు వాడడానికి సిగ్గుండాలి

## - వై.నాగేశ్వరరావు యాదవ్



**కర్నూల్- సూర్య వాస్తవం :** బీసీల గురించి మాట్లాడే అర్హత మాజీ మంత్రి వైసీపీ నాయకులు జోగి రమేష్ కు లేదని కర్నూలు జిల్లా బీసీ సంఘల నాయకులు అన్నారు. కర్నూలు బీసీ భవన్ లో బీపీ మండల్ జయంతి సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాగేశ్వరరావు యాదవ్, బీసీ సంఘల నాయకులు బీపీ మండల్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా నాగేశ్వరరావు యాదవ్ మాట్లాడుతూ బీపీ మండల్ ఆశయాలను కొనసాగిస్తామన్నారు. వైసీపీ హాయంలో బీసీలకు అన్యాయం జరిగితే మాజీమంత్రి జోగి రమేష్ స్పందించలేదని ఇప్పుడు తన కుటుంబ వ్యవహారాన్ని బీసీలకు అన్యాయం జరిగినట్లు మాట్లాడడం సరికాదన్నారు. ఒక గుండా మాదిరిగా పార్టీ కార్యాలయాలపై దాడికి పాల్పడి, మహిళలపై అసభ్యంగా ప్రవర్తించిన జోగి రమేష్ ఇప్పుడు బీసి ల గురించి మాట్లాడితే ఎవరు నమ్మరన్నారు. గత ప్రభుత్వంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్లను పదిశాతం తగ్గించి 16వేల 4 వందల పదవులు తగ్గిస్తే అప్పుడు జోగి రమేష్ కు బీసీలు గుర్తుకు రాలేదా అని నాగేశ్వరరావు యాదవ్ ప్రశ్నించారు. బీసీలను కిరాతకంగా హత్య చేస్తే మాట్లాడని జోగి రమేష్ తన కుటుంబంలో జరిగే వివాదాలను బీసీలకు అన్యాయం జరిగిందని కూటమి ప్రభుత్వం పై బురదజల్లే విధంగా ప్రవర్తించడాన్ని బీసీలు నమ్మరన్నారు. జోగి రమేష్ చేసిన అవినీతి వల్ల జైలుకు వెళితే దాన్ని బీసీలకు అన్యాయం జరిగిందని చెప్పడానికి సిగ్గుండాలన్నారు. ప్రస్తుతం కూటమి

- అత్యవసరాన్ని ఆసరాగా చేసుకుని అంబులెన్స్ దందా?
- రూ.5,500కు వచ్చే ప్రయాణానికి రూ.10 వేలా?
- పేదల ప్రాణాలతో అంబులెన్స్ వ్యాపారం?
- పేదల ఆపదే అంబులెన్స్‌లకు ఆదాయ మార్గమా?
- అంబులెన్స్ దందాకు అడ్డుకట్ట ఎప్పుడు?




# ప్రభుత్వ ఆసుపత్రుల వద్ద,, అంబులెన్స్‌ల ఇష్టారాజ్యం..!

**అనంతపురం వైద్యం – సూర్య వాస్తవం:** ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేద, మధ్యతరగతి ప్రజలకు అత్యవసర సమయంలో అంబులెన్స్ ఛార్జీలు అదనపు భారంగా మారుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అంబులెన్స్‌లను ఒక యూనియన్ ఆధీనంలో ఉంచి, బయట నుంచి వచ్చే అంబులెన్స్‌లను అనుమతించకుండా, ఎక్కువ ఛార్జీలు వసూలు చేస్తున్నారంటూ రోగుల బంధువులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇటీవల అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఓ రోగిని మెరుగైన వైద్యం కోసం బెంగళూరుకు తరలించాలని వైద్యులు సూచించినట్లు సమాచారం. దీంతో రోగి బంధువులు ఆసుపత్రి బయట ఉన్న అంబులెన్స్ నిర్వాహకులను సంప్రదించగా, బెంగళూరుకు తీసుకెళ్లేందుకు రూ.10 వేలు చెల్లించాలని చెప్పినట్లు వారు ఆరోపించారు. అధికంగా ఉందని ప్రశ్నించగా అంతే చెల్లించాల్సి ఉంటుందని సమాధానం వచ్చినట్లు రోగి బంధువులు తెలిపారు. దీంతో వారు బయట ఉన్న మరో అంబులెన్స్‌ను సంప్రదించగా..... అనంతపురం నుంచి బెంగళూరులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి రోగిని తీసుకెళ్లేందుకు రూ.5,500కు అంగీకరించినట్లు చెప్పారు.అయితే ఆ అంబులెన్స్ ప్రభుత్వ ఆసుపత్రి వద్దకు చేరుకున్న తర్వాత అక్కడి అంబులెన్స్ నిర్వాహకులు అభ్యంతరం వ్యక్తం చేసినట్లు రోగి బంధువులు ఆరోపించారు. తమ వద్ద సీరియల్‌లో ఉన్న అంబులెన్స్‌లోనే రోగిని తరలించాలని పట్టుబట్టడంతో, రోగి ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని చివరకు రూ.9,500 చెల్లించి అక్కడి అంబులెన్స్‌లోనే బెంగళూరుకు తరలించాల్సి వచ్చిందని వారు తెలిపారు.

### బయట రూ.5,500....
### ప్రభుత్వ ఆసుపత్రి వద్ద రూ.10 వేలా?

ప్రైవేటు ఆసుపత్రుల వద్ద ఉన్న అంబులెన్స్‌లను సంప్రదించినప్పుడు బెంగళూరుకు రోగిని తరలించేందుకు సుమారు రూ.5 వేల నుంచి రూ.6 వేల వరకు ఛార్జీలు చెబుతున్నారని రోగుల బంధువులు పేర్కొంటున్నారు. అదే సమయంలో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద మాత్రం రూ.9,500 నుంచి రూ.10 వేల వరకు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.

### పేదల పరిస్థితి ఏమిటి?

ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే వారిలో ఎక్కువ మంది ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందినవారే. అనారోగ్యంతో ఉన్న కుటుంబ సభ్యులకు వైద్యం చేయించేందుకు అప్పులు చేసి ఆసుపత్రికి వస్తున్న పరిస్థితులు కూడా ఉంటాయి. ఇలాంటి సమయంలో వైద్యులు మెరుగైన చికిత్స కోసం మరో నగరానికి తరలించాలని సూచిస్తే, రోగి కుటుంబ సభ్యులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

అత్యవసర పరిస్థితిని ఆసరాగా చేసుకుని అంబులెన్స్ ఛార్జీల పేరుతో అదనపు భారం మోపడం ఎంతవరకు సమంజసమని రోగుల బంధువులు ప్రశ్నిస్తున్నారు.

### అధికారులు స్పందించాలి

ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలో అంబులెన్స్ సేవలకు ఎలాంటి నియమాలు ఉన్నాయి? ఛార్జీలను ఎవరు నిర్ణయిస్తున్నారు? బయట అంబులెన్స్‌లను ఎందుకు అనుమతించరు? అనే ప్రశ్నలకు సంబంధిత అధికారులు సమాధానం చెప్పాలని ప్రజలు కోరుతున్నారు.అంబులెన్స్‌లకు నిర్దేశిత ఛార్జీల పట్టికను బహిరంగంగా ప్రదర్శించాలని, అదనపు వసూళ్లపై ఫిర్యాదులు వస్తే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని సామాజికవేత్తలు కోరుతున్నారు.“ప్రైవేటు ఆసుపత్రుల వద్ద తక్కువ ధరకు అంబులెన్స్ లభిస్తుంటే.. ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఎందుకు అధిక ఛార్జీలు?” అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

ఈ వ్యవహారంపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, ఆసుపత్రి అధికారులు, సంబంధిత రవాణా/అంబులెన్స్ నియంత్రణ అధికారులు దృష్టి సారించి స్పష్టత ఇవ్వాలని కోరుతున్నారు.

- హిందూపురం సీడీపీఓపై కదిరిలో మొక్కుబడిగా విచారణ
- కర్నూలు నుంచి వచ్చి విచారణకు డుమ్మా కొట్టిన ఆర్జేడీ
- విచారణ ముగించిన కింది స్థాయి ఉద్యోగులు
- విచారణ సమయంలో ఆర్జేడీ ఎక్కడికి వెళ్లినట్లు?
- విచారణను పక్కదారి పట్టించేందుకు నగదు, నగలు, పట్టు చీరలు

# అంతా తూచ్... అనుకున్నదే అయింది..!



**శ్రీ సత్య సాయి బ్యూరో – సూర్య వాస్తవం:** ఐసీడీఎస్ లో అనుకున్నదే అయింది. అనేక అనుమానాలు, సందేహాలను నిజం చేసి.. నిజాలను సమాధి చేసేందుకు చివరి వరకు ప్రయత్నించడం సంచలనంగా మారింది. హిందూపురం సీడీపీఓ సుధా వరలక్ష్మిపై కదిరిలో రహస్యంగా విచారణ చేసిన తీరు ఇప్పుడు ఆ శాఖలో దుమారం రేపింది. విచారణ కోసం ప్రత్యేకంగా కర్నూలు నుంచి కదిరి చేరుకున్న ఐసీడీఎస్ ఆర్జేడీ మనోరంజని.. విచారణ జరిగే సమయంలో మాత్రం అక్కడ లేకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. కేవలం కింది స్థాయి ఉద్యోగులతో మొక్కుబడి విచారణ చేయించి చేతులు దులుపుకోవడంపై అనేక విమర్శలు వెల్లువెత్తాయి.

### అసలు సంగతి ఇదీ..

ప్రస్తుతం హిందూపురం సీడీపీఓగా పని చేస్తున్న సుధా వరలక్ష్మి గతంలో కదిరి పడమర ప్రాజెక్ట్ సీడీపీఓగా పని చేసిన సమయంలో పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడినట్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు వెళ్లాయి. ఆ తరువాత కదిరి పడమర ప్రాజెక్ట్ రద్దు కాగా.. కొత్తగా ఓ.డీ.చెరువు ప్రాజెక్ట్ ఆవిర్భవించింది. తదనంతరం ఓడీచెరువు సీడీపీఓగా మళ్లీ సుధా వరలక్ష్మి నియమితులయ్యారు. ఇక్కడ పని చేసిన కాలంలోనూ కాంట్రాక్టర్లు, సప్లయర్లు, అంగన్వాడీ వర్కర్లు, ఆయాలు, వారి కుటుంబ సభ్యుల ఖాతాల్లోకి లక్షలకు లక్షలు నిధులు పక్కదారి పట్టించారు. మినీ వర్కర్లకు మెయిన్ వర్కర్లుగా ఉద్యోగోన్నతి కల్పించే సమయంలోనూ, రిటైర్డ్ అయిన వర్కర్ల స్థానంలో ఆయాలకు ప్రమోషన్లు ఇవ్వడంలోనూ వేలకు వేలు గుంజారునే ఆరోపణలు ఉన్నాయి. అంగన్వాడీల నియామకాలకు సంబంధించిన నోటిఫికేషన్లలోనూ రోస్టర్లను తారుమారు చేశారనే విమర్శలు ఉన్నాయి. దీని వెనుక లక్షల్లో డబ్బులు ముట్టజెప్పిన వారికి పోస్టులు కట్టబెట్టాలన్న ఎత్తుగడ ఉన్నట్లు ఫిర్యాదులు వెళ్లాయి.

### బదిలీ అయినా ఛార్జ్ ఇవ్వకుండా.. రికార్డులు అప్పగించకుండా..

కదిరి పడమర ప్రాజెక్ట్ రద్దు అయి.. కొత్తగా ఓడీచెరువు ప్రాజెక్ట్ ఏర్పాటైంది. పాత ప్రాజెక్ట్కు సంబంధించిన రికార్డులు బదిలీ సమయంలో కొత్తగా వచ్చిన అధికారిణికి అప్పగించకపోగా.. తన వద్దే ఉంచుకోవడం అనేక అనుమానాలను పెంచింది. కనీసం విచారణ సమయంలో ఇప్పటికీ ఆ రికార్డులు అందించకుండా తన ఆధీనంలోనే ఉంచుకోవడం గమనార్హం.

### సీరియస్‌గా పరిగణించిన ఐసీడీఎస్ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి

గతంలో కదిరి పడమర ప్రాజెక్ట్ తో పాటు ఓడీచెరువు సీడీపీఓగా పని చేసిన కాలంలో కనీసం కోటి రూపాయలకు పైనే అక్రమంగా నిధులు దిగమించినట్లు నాయకులు, అంగన్వాడీ వర్కర్లు ఉన్నతాధికారులకు పక్కా ఆధారాలతో ఫిర్యాదులు చేశారు. దీనిపై ఐసీడీఎస్ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి సమగ్ర విచారణకు నిర్ణయించారు. విచారణాధికారిగా కర్నూలు ఇన్చార్జ్ ఆర్జేడీ మనో రంజనికి బాధ్యతలు అప్పగించారు. విచారణ ఓడీచెరువు ప్రాజెక్ట్ నిర్వహించాల్సి ఉంది. అందుకు భిన్నంగా కదిరిలో నిర్వహించడం, ఈ విషయం పిటీషనర్లను గానీ, బాధిత అంగన్వాడీ వర్కర్లను గానీ సమాచారం ఇవ్వలేదని తెలుస్తోంది. తమకు అనుకూలమైన వర్కర్లను కదిరికి పిలిపించుకొని తమకు నచ్చినట్లు రాయించుకున్నట్లు సమాచారం.

### వచ్చినట్లే వచ్చి..ఆర్జేడీ ఎక్కడికి పోయినట్లు?

కదిరి ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పులివెందుల మార్గంలోని కొండ గుట్టల మధ్య ఉంది. అక్కడికి ఎవరొచ్చినా తెలియదు. అందుకు విచారణ అక్కడే నిర్వహించాలని ఆర్జేడీ నిర్ణయించడం అనేక సందేహాలకు తావిస్తోంది. విచారణ కోసమని కదిరికి వచ్చిన ఆర్జేడీ విచారణ సమయంలో కార్యాలయంలో అందుబాటులో లేకుండా పోగా, ఆమె వెంట వచ్చిన కింది స్థాయి సిబ్బంది విచారణ చేసిన తీరు అందరినీ విస్తుపోయేలా చేసింది. వచ్చిన కొందరు కార్యకర్తలతో తమకు నచ్చినట్లు సంజాయిషీ రాయించుకోవడం గమనార్హం. వారిలో బాధితులు ఎవరూ లేకపోవడం విశేషం. విచారణ ప్రక్రియలో అంతా తానై వ్యవహరించాల్సిన ఆర్జేడీ రహస్య ప్రదేశంలో కొందరు సీడీపీఓలను పిలిపించుకొని మంతనాలు సాగించినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ అంశంతో ఏమాత్రం సంబంధం లేని కదిరి సీడీపీఓను విచారణ జరిగే సమయంలో అక్కడే ఉండాలంటూ చెప్పడం విడ్డూరంగా ఉంది.

### విచారణ సమయంలో పత్తా లేని పీడీ

విచారణ సమయంలో శ్రీసత్యసాయి జిల్లా పీడీ ప్రమీల కనిపించకపోవడం కూడా అనేక అనుమానాలకు తావిచ్చింది. పీడీకి ఏమాత్రం విషయం తెలియజేయకుండా.. ఆమె ప్రమేయం లేకుండా కేవలం తమకు అనుకూలమైన వారితోనే విచారణ ప్రక్రియ ముగించేలా ఆరోపణలు ఎదుర్కొంటున్న సీడీపీఓ చక్రం తిప్పినట్లు తెలుస్తోంది. అందుకే ప్రెసెంటింగ్ ఆఫీసర్గా వ్యవహరించాల్సిన పీడీ స్థానంలో కర్నూలులో పని చేసే చిల్డ్రన్ హోం సూపరింటెండెంటును పిలిపించుకోవడం, ఆమెకు అంత అవగాహన లేకపోవడం స్పష్టంగా అర్థమైంది. విచారణ సమయంలో కీలక రికార్డులు తన వద్ద ఉంచుకొని విచారణాధికారికి సహకరించడం ఆమె చేయాల్సిన పని. అందుకు విరుద్ధంగా ఆమె వ్యవహరించడం అనుమానాలకు బలం చేకూర్చింది. రికార్డులు, ఆధారాలు లేకుండా ఏ విధంగా విచారణ చేశారన్న ప్రశ్నలకు ఆమె సమాధానం చెప్పాల్సి ఉంది.

### అవినీతి అధికారికి ఆర్జేడీ కార్యాలయ అధికారుల అండ?

సుమారు రూ.కోటికి పైగా అవినీతి, అక్రమాలకు పాల్పడిన సీడీపీఓను కాపాడేందుకు ఆర్జేడీ, ఆమె వెంట వచ్చిన వారు ప్రయత్నాలు చేయడంపై అంగన్వాడీ వర్కర్లు, పిటీషనర్లు మండిపడుతున్నారు. దీని వెనుక భారీ మొత్తంలో డబ్బులు చేతులు మారడంతో పాటు విలువైన కానుకలు, పట్టు చీరలు సమర్పించుకున్నట్లు కూడా చర్చ జరుగుతోంది.

ఇప్పటికే అనేక సార్లు చార్జ్మెమోలు అందుకున్న సదరు సీడీపీఓ.. పీడీ ప్రమోషన్ లిస్టులో ఉండడంతో తనపైనున్న కేసులన్నీ మాఫీ చేసుకునేందుకు లక్షలకు లక్షలు నీళ్లప్రాయంలా ఖర్చు చేస్తున్నట్లు ఆ శాఖలో జోరుగా చర్చలు నడుస్తున్నాయి. విచారణను పక్కదారి పట్టించి.. ఎలాగైనా సదరు అవినీతి అధికారిని కాపాడేందుకే విచారణ అధికారుల బృందం ప్రయత్నిస్తుండడంపై కొందరు ఉన్నతాధికారులకు మళ్లీ ఫిర్యాదులు చేసే ప్రయత్నాల్లో బాధితులు ఉన్నట్లు కూడా తెలుస్తోంది.

## యువ నాయకునికి ఘన స్వాగతం

- వర్షం సైతం లెక్కచేయకుండా నారా లోకేష్ రోడ్ షోలో పాల్గొన్న దుర్గం ప్రజలు...
- ప్రజలకు అభివాదం చేస్తూ దాదాపు నాలుగు గంటలు పాటు రోడ్ షో....
- నారా లోకేష్ రాకతో రాయదుర్గం పసుపు జండాలతో కళకళ...





**రాయదుర్గం - సూర్య వాస్తవం :** రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాయదుర్గం రోడ్ షో లో ప్రజలు అడుగడుగున నీరాజనం పలికారు. వర్షం సైతం లెక్కచేయకుండా యువ నాయకుడు రోడ్ షో లో పాల్గొనడం విశేషం. నారా లోకేష్ రోడ్ షో బళ్లారి రోడ్డు నుండి కనేకల్ రోడ్ వరకు దాదాపు నాలుగు గంటలసేపు రోడ్ షో నిర్వహించారు. నారా లోకేష్ రాకతో రాయదుర్గం పట్టణం పసుపు జెండాలతో కళకళలాడింది. ప్రజలకు అభివాదం చేస్తూ ప్రజా సమస్యలను తెలుసుకుంటూ నారా లోకేష్ రోడ్ షో కొనసాగింది. ప్రజలు నారా లోకేష్ రోడ్ షోలో పోటీతడంతో పోలీసులకు పరీక్షగా మారింది. రాష్ట్ర మంత్రి నారా లోకేష్ వర్షం నీ సైతం లెక్కచేయకుండా ప్రజలతో రోడ్ షో లో పాల్గొని రాయదుర్గం ప్రజలను నారా లోకేష్ రోడ్ షో ఆకట్టుకోవడం విశేషంగా మారింది. తెలుగు తమ్ముళ్లు నారా లోకేష్ రాకతో భారీ గజమాలతో సత్కరించి ఆహ్వానించారు.

## సూపర్.... సీఐ సార్...!

- నడిమివంకలో భారీ ట్రాఫిక్ రద్దీ..
స్వయంగా రంగంలోకి ఫోర్త్‌టౌన్ సీఐ మస్తాన్‌వలి...!
- ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించడంతో పెరిగిన రద్దీ



**అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం :** అనంతపురం నగరంలోని నడిమివంక ప్రాంతంలో మంగళవారం సాయంత్రం భారీగా ట్రాఫిక్ రద్దీ ఏర్పడింది. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా విరుద్ధ దిశలో వాహనాలు నడపడంతో పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారింది. దీంతో బళ్లారి, ఉరవకొండ వైపు వెళ్లే వాహనాలతో పాటు కళ్యాణదుర్గం, రాయదుర్గం వైపు వెళ్లే వాహనాలు, బైపాస్ మార్గంలో వెళ్లే వాహనాలు పెద్ద సంఖ్యలో నిలిచిపోయాయి. అదే సమయంలో పాఠశాలలు విడిచే సమయం కావడంతో స్కూల్ బస్సులు ఒక్కసారిగా రోడ్డుపైకి రావడంతో ట్రాఫిక్ రద్దీ మరింత పెరిగింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమాచారం అందుకున్న ఫోర్త్‌టౌన్ సీఐ మస్తాన్‌వలి స్వయంగా రంగంలోకి దిగి ట్రాఫిక్‌ను క్రమబద్ధీ కరించారు. వాహనాలను క్రమపద్ధతిలో మళ్లిస్తూ రద్దీని నియంత్రించారు. పరిస్థితిని దగ్గరుండి పర్యవేక్షిస్తూ వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టారు. సీఐ చొరవతో ట్రాఫిక్ క్రమంగా సద్దుమణిగి వాహనాల రాకపోకలు సజావుగా సాగాయి.

## ఆంధ్రజోనల్ తైక్వాండో పోటీలలో కృష్ణవేణి స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**పామిడి - సూర్య వాస్తవం:** తైక్వాండో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్ ఒలంపిక్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫస్ట్ వెస్ట్‌ఆంధ్ర జోనల్ తైక్వాండో ఛాంపియన్షిప్‌లో కృష్ణవేణి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో చదువు తున్న విద్యార్థులు బంగారు పతకాలను సాధించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడిషనల్ ఎస్పీ ఖాదర్ భాషా విచ్చేసి విద్యార్థు లను అభినందించారు. తలారి సత్య బ్రూస్‌లీ, తలారి సత్య గౌరవ్ లీ,పెరుమాళ్ ప్రసన్నలక్ష్మి,కే.పార్థసారథి రెడ్డి,గొల్ల దేవిక, ఈ.జస్మిత, సునీతలు గోల్డ్ మెడల్ సాధించగా, నేనావత్ కీర్తి వన్నెశ్రీ, గిరి ప్రియాలు సిల్వర్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఆర్. అనురాధ రెడ్డి మాట్లాడుతూ కృష్ణవేణి స్కూల్ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలో కూడా రాణిస్తున్నార న్నారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడాఎంతో ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఆర్. అనురాధ రెడ్డి, ఇంచార్జ్ శశికళ,విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం, పిఈటి మల్లికార్జున పాల్గొని విద్యార్థులను అభినందించారు.



## రూ.10 వేల కోట్లతో పవన విద్యుత్ ప్రాజెక్టులు...!

- పవన విద్యుత్ ప్రాజెక్టులకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన
- సుజ్లాన్ ప్రాజెక్టులతో 4 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు
- పాల్గొన్న ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్



**ఉరవకొండ - సూర్య వాస్తవం :** అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గం కణేకల్లు మండలం హులికెర గ్రామంలో సుజ్లాన్ సంస్థ ఏర్పాటు చేయనున్న పవన విద్యుత్ ప్రాజెక్టులకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుజ్లాన్ సంస్థకు చెందిన ఎా144 న్యూ బ్లేడ్ ప్రొడక్షన్ లైన్‌ను మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. అనంతపురం జిల్లాలో సుమారు రూ.10 వేల కోట్ల పెట్టు బడితో 1,325 మెగావాట్ల సామర్థ్యంతో పవన విద్యుత్ ప్రాజెక్టులను సుజ్లాన్ సంస్థ ఏర్పాటు చేయనుంది. రాయ దుర్గం, ఉరవకొండ, కళ్యాణదుర్గం నియోజకవర్గాల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ భాగస్వామ్యంతో ఈ ప్రాజెక్టులు అభివృద్ధి చేయనున్నట్లు వెల్ల డించారు. ఈ ప్రాజెక్టుల ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 4,000 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించ నున్నాయి. ముఖ్యంగా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు జిల్లాలో పారిశ్రామిక, ఆర్థిక కార్యకలాపాలకు మరింత ఊతం లభించనుంది. పునరుత్పాదక ఇంధన రంగంలో భారీ పెట్టుబడులకు అనంతపురం జిల్లా కేంద్రంగా మారుతున్న నేపథ్యంలో, సుజ్లాన్ ప్రాజెక్టుల ద్వారా జిల్లాలో అభివృద్ధి మరింత వేగం పుంజుకునే అవకాశం ఉంది. స్థానికంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు పవన విద్యుత్ రంగంలో అనంతపురం జిల్లాకు మరింత ప్రాధాన్యం లభించనుంది.

## తాగునీటికే తొలి ప్రాధాన్యత...!

- సూపర్ ఎల్‌నినో ప్రభావంతో తీవ్ర వర్షాభావం...
- వరి, మిరప సాగుకు దూరంగా ఉండాలిని రైతులకు విజ్ఞప్తి.
- హెచ్‌ఎల్‌సీ, హంద్రీనీవా నీటి లభ్యతపై మంత్రి పయ్యావుల కేశవ్ ఉన్నతస్థాయి సమీక్ష



**ఉరవకొండ - సూర్య వాస్తవం :** సూపర్ ఎల్‌నినో ప్రభావంతో జిల్లాలో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో తాగునీటి అవసరాలకే తొలి ప్రాధాన్యత ఇస్తామని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు. ప్రస్తుత నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని రైతులు అధిక నీటి వినియోగం కలిగిన వరి, మిరప పంటలను సాగు చేయవద్దని విజ్ఞప్తి చేశారు. కనేకల్ మండలం నల్లంపల్లిలో మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణతో కలిసి మంత్రి పయ్యావుల కేశవ్ హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్, హెచ్‌ఎల్‌సీ, వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులతో అత్యవసర సమీక్ష నిర్వహించారు. జిల్లాలో తాగునీటి అవసరాలు, ప్రస్తుత నీటి నిల్వలు, సాగునీటి పరిస్థితిపై అధికారులతో చర్చించారు. తుంగభద్ర డ్యామ్ నుంచి 16 టీఎంసీల నీరు కేటాయించినప్పటికీ వర్షాభావం, ఆవిరి నష్టాల కారణంగా జిల్లాకు చేరే సరికి సుమారు 9 నుంచి 10 టీఎంసీల నీరు మాత్రమే అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని అధికారులు మంత్రికి వివరించారు. హంద్రీ--నీవా నుంచి కేటాయించిన 4 టీఎంసీల నీరు కూడా ప్రస్తుత పరిస్థితుల్లో పరిమితమేనని తెలిపారు. ప్రజల తాగునీటి అవసరాలు తీర్చిన అనంతరం నీరు మిగిలితే జొన్న, మొక్కజొన్న, కంది వంటి ఆరుతడి పంటలకు అందించే అవకాశాలను పరిశీలించాలని మంత్రి అధికారులతో చర్చించారు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో సాగునీటి విడుదలపై అధికారులు నిస్సహాయత వ్యక్తం చేశారు.

**రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపాలి**

ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు అధిక నీరు అవసరమయ్యే వరి, మిరప సాగుకు దూరంగా ఉండాలని మంత్రి సూచించారు. తుంగభద్ర నుంచి వచ్చే నీటిని ప్రధానంగా తాగునీటి అవసరాలకు వినియోగించాల్సి ఉందన్నారు. హంద్రీ--నీవా నీటిని డ్రింకింగ్ వాటర్ కేటాయింపులకు అనుసంధానం చేయడంతో పాటు అప్పర్ రీచ్‌లో రక్షణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. కృష్ణా నదీ యాజమాన్య బోర్డు సమావేశం వాయిదా పడిన నేపథ్యంలో హంద్రీ--నీవా నీటి కేటాయింపులపై తుది స్పష్టత రాలేదని మంత్రి తెలిపారు. బోర్డు సమావేశం అనంతరం దీనిపై స్పష్టత వచ్చే అవకాశం ఉందన్నారు.

**క్షేత్రస్థాయిలో పంటలపై సమగ్ర డేటా**

రాబోయే రెండు మూడు రోజుల్లో ఈ--పంట ఆధారంగా బోర్‌వెల్ ఆధారిత సాగు ఎంత ఉంది? బోర్‌వెల్ సౌకర్యం లేని సాగుభూములు ఎన్ని ఉన్నాయి? అనే అంశాలపై క్షేత్రస్థాయి స్పష్టమైన డేటాను సేకరించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. నీటి లభ్యత, విడుదలపై రైతులకు ఎప్పటికప్పుడు ఖచ్చితమైన సమాచారం అందేలా వాట్సాప్ గ్రూపులు, రైతు సంఘాలు, గ్రామస్థాయిలో రెవెన్యూ, వ్యవసాయ శాఖల ద్వారా నిరంతరం కమ్యూనికేషన్ కొనసాగించాలని సూచించారు. సమగ్ర ప్రణాళిక సిద్ధం చేసి అధికారులతో మరోసారి చర్చించిన అనంతరం తదుపరి నిర్ణయాలను వెల్లడిస్తామని మంత్రి తెలిపారు. సమీక్షలో హెచ్‌ఎన్‌ఎస్-ఎస్ ఎస్‌ఈ రాజగోపాల్, హెచ్‌ఎల్‌సీ ఎస్‌ఈ సుధాకర్‌రావు, వ్యవసాయ శాఖ అధికారి సాలు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గుత్తి కోటపై వ్యాసరచన, గేయాలు, చిత్ర లేఖనంపై పోటీలు

**- పోస్టర్ ఆవిష్కరణ**



**గుత్తి - సూర్య వాస్తవం :** గుత్తి అర్బన్ 27న జరగనున్న ప్రపం చ పర్యాటక దినోత్సవం సందర్భంగా గుత్తి కోట సంరక్షణ సమితి ఆ ధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా గుత్తి కోటపై వ్యాసరచన,గేయాలు,చిత్ర లేఖనం పోటీలను నిర్వహించనున్న నేపథ్యంలో, మంగళవారం గుత్తి మున్సిపల్ కార్యాలయ ప్రాంగణం లో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ జబ్బార్ మియా ఆధ్వర్యంలో జ రిగిన ఈ కార్యక్రమంలో గుత్తి కోట సంరక్షణ సమితి అధ్యక్షుడు విజ యభాస్కర్ మరియు సమితి సభ్యులు పాల్గొన్నారు .ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ జబ్బార్ మియా మాట్లాడుతూ,గుత్తి కోట దేశంలోని ప్రముఖ గిరిదుర్గాలలో ఒకటిగా,కొం డపై నిర్మించబడిన అద్భుతమైనచా రిత్రక కోటగా వెలు గొందుతోందన్నా రు.ఎన్నో రాజవంశాల ప్రస్థానానికి గుత్తి కోట సాక్ష్యంగా నిలిచిందని తె లిపారు.గుత్తి కోట వేదికగా యోగేం ద్ర కార్యక్రమాలు,గుత్తి కోట ఉత్సవా లను ఘనంగా నిర్వహించడం అభి నందనీయమన్నారు. రాబోయే కా లంలో గుత్తి కోట ఒక ప్రధాన పర్యా టక కేంద్రంగా అభివృద్ధి చెందే అవ కాశాలు ఉన్నాయని కమిషనర్ పే ర్కొన్నారు.ప్రపంచ పర్యాటక దినో త్సవాన్ని పురస్కరించుకుని గుత్తి కోటపై వ్యాసరచన,చిత్రలేఖనం,గే యాల పోటీలు నిర్వ హించడం ద్వా రా కోట చరిత్ర,విశిష్టత రాష్ట్రవ్యా ప్తంగా మరింతగా ప్రచారంలోకి వ స్తుందని అన్నారు.ప్రతి సంవ త్సరం గుత్తి కోట సంరక్షణ సమితి ఆధ్వ ర్యంలో ప్రపంచ పర్యాటక దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించడం అభి నందనీయమని ప్రశంసించారు.గు త్తి కోట సంరక్షణ సమితి అధ్యక్షుడు విజయభాస్కర్ మాట్లాడుతూ,భా వితరాలు గుత్తి కోట గొప్ప చరిత్రను మరచిపోకుండా ఉండేందుకు సంర క్షణ సమితి ఆధ్వర్యంలో ఇటువంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహి స్తున్నామని తెలిపారు.రాష్ట్రవ్యా ప్తంగా నిర్వహించే ఈ పోటీల్లో విజే తలకు ప్రముఖుల చేతుల మీదుగా ఘనంగా బహుమతుల ప్రదాన కా ర్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వె ల్లడించారు.ఈ కార్యక్రమంలో సంర క్షణ సమితి ఉపాధ్యక్షులు సుధాకర్ నాయుడు,గౌరవ సలహాదారు,రిటై ర్డ్ హెడ్‌మాస్టర్ ఏ.వి.సుధాకర్ బా బు,సంరక్షణ సమితి యువజన క న్వీనర్ హెచ్.ఎం.జీలాన్,సామాజిక కార్యకర్త,అక్షయ సేవా ట్రస్ట్ చైర్మన్ కందుల హేమలత, సామాజిక కార్య కర్తలు ఆదినారాయణ ,మాణిక్యం, మున్సిపల్ మేనేజర్ రాంబాబు,శా నిటరీ ఇన్‌స్పెక్టర్ విశ్వనాథ్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది,సంరక్షణ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**రాయదుర్గం - సూర్య వాస్తవం :** కనేకల్ మండలం కనేకల్ క్రాస్ లో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలుర గురుకుల పాఠశాలను మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా పాఠశాలలో ఉన్న విద్యార్థులతో మాట్లాడి వారికి గల సమస్యలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ప్రిన్సిపల్‌తో సిబ్బందితో మాట్లాడి పాఠశాల నందు ఉన్న సమస్యలపై చర్చించారు. పాఠశాలలో నీటి సమస్య అధికంగా ఉన్నదని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వెంటనే నీటి సమస్యను పరిష్కారం చేస్తామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. డ్రైనేజీ సమస్యకు కమ్యూనిటీ షోక్ పిట్ ఉపయోగించు కోవాలన్నారు. కార్యాలయ సిబ్బందికి సకాలంలో జీతాలు అందుతున్నాయా అని జిల్లా కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. పాఠశాల ఆవరణాన్ని పరిశీలించారు. తదనంతరం పిల్లలతో పాటు కాసేపు వరండాలో కూర్చొని ముచ్చటిస్తూ పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఆటలందు ఆసక్తి పెంచుకోవాలని, తద్వారా విద్యార్థుల శారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, తహశీల్దార్ బ్రహ్మయ్య, ఎంపీడీఓ షేక్షావలి, ఆర్ఐ సందీప్, విఆర్ఓ పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి



**పామిడి - సూర్య వాస్తవం :** భారతీయ సంస్కృతి సంప్రదాయలను కాపాడవలసిన భాద్యత యువత పై ఉందని ఆర్ ఎస్ ఎస్ రాయలసీమ జిల్లాల ప్రముఖ్ నల్లపరెడ్డి కోరారు. పామిడి వాసవి కల్యాణమండపం లో ఆర్ ఎస్ ఎస్ యువకుల పాత్ర అనే అంశం పై సమావేశంవక్తలు కోరారు.  మంగళవారం సాయంత్రం నిర్వహించారు. మత్తులో గమత్తులు చేయడం యువత మానాలని వక్తలు కోరారు. అదేవిధంగా దేశ సంరక్షణ ప్రతి ఒక్క యువకుడు బాధ్యతగా వ్యవహరించాలని ఏదైనా విపత్తు వస్తే యువత ముందుండి సేవా కార్యక్రమాలు చేయాలి ఏదైనా తప్పు జరిగినప్పుడు ఇందులో వాస్తవం ఉందా లేదా అని గ్రహించి సాటివారిని సేవ చేస్తూ ముందుకు సాగాలని యువకులకి సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఖండ సంఘ చాలక్ విశ్వనాథ్, జోజోడే కుమార్, పట్రాశీన  చౌహన్ అంజినాయక్ చాణిక్య రాజశేఖర్ అంగజాల మంజు వినోదు చంద్ర నరేంద్ర మధు గౌడ్ మంజునాథ గోపాల్ నవీన్ శబరి తదితరులు పాల్గొన్నారు.

# రాత్రిపూట పోలీసుల గస్తీ పెంచి దొంగతనాలు నివారించండి



**పామిడి - సూర్య వాస్తవం :** పామిడి పట్టణంలో దొంగతనాల నివారణలో భాగంగా పోలీసుల గస్తీ పెంచ వలసిన అవసరం ఎంతైనా ఉందని పట్టణ వాసులు మండల అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. మంగళవారం అర్ధరాత్రి వేళ సరస్వతీ విద్యా మందిరం పక్క వీధిలో గుర్తు తెలియని దుండగుడు ద్విచక్ర వాహనాన్ని దొంగలించుటకు తీవ్రంగా ప్రయత్నం చేసి దారి మధ్యలోనే వదలి పారిపోయాడని, కాలనీవాసులు పేర్కొన్నారు. ఆ దొంగను పట్టుకొనాలనే చిత్తశుద్ధి పోలీసులకు ఉంటే మా వీధిలోని సీసీ కెమెరాలను పరిశీలించ గలరని వీధిలోని ప్రజలు కోరుతున్నారు. పట్టణంలో వరుసుగా దొంగతనాలు మితిమీరిపోతున్నాయని, వీటిని అరికట్టేందుకు కనీసం గస్తీ పోలీసులను పెంచాలని కోరుతున్నారు.

## విద్యార్థులకు తాగునీటి కష్టాలు సీపీఐ

**తనకల్లు - సూర్య వాస్తవం :** మండల పరిధిలోని బొంతలపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మినరల్ వాటర్ ప్లాంట్ రెండేళ్లుగా పనిచేయకపోవడంతో విద్యార్థులు తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సీపీఐ నాయకులు ఆరోపించారు. ఈ విషయాన్ని పలుమార్లు సీపీఐ నాయకుల దృష్టికి తీసుకురాగా, పాఠశాల సిబ్బందితో కలిసి పరిశీలించారు. పాఠశాలలో పనిచేయకుండా ఉన్న వాటర్ ప్లాంట్‌కు వెంటనే మరమ్మతులు చేపట్టి విద్యార్థులకు సురక్షిత తాగునీరు అందించాలని సీపీఐ మండల కార్యదర్శి డిమాండ్ చేశారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.



# రాయదుర్గం నియోజకవర్గంకు పెట్టుబడుల ఊపు...!

- సుజ్లాన్ విండ్ టర్బైన్ తయారీ విస్తరణ యూనిట్‌కు శంకుస్థాపన
- స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలి: ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు




**కణేకల్ - సూర్య వాస్తవం:** అనంతపురం జిల్లా కణేకల్ మండలం కణేకల్ క్రాస్ వద్ద సుజ్లాన్ విండ్ టర్బైన్ తయారీ విస్తరణ యూనిట్‌కు మంగళవారం శంకుస్థాపన, భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు నారా లోకేష్, పయ్యావుల కేశవ్, ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు. అనంతపురం జిల్లాలో పెట్టుబడుల జోరు పెరుగుతోందని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ అన్నారు. గాలిమరలు, సౌర విద్యుత్ ప్రాజెక్టులతో ఇప్పటికే విద్యుత్ రంగంలో ప్రత్యేక గుర్తింపు పొందిన జిల్లాను పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం, మంత్రి నారా లోకేష్ చొరవతో జిల్లాకు భారీ ప్రాజెక్టులు వస్తున్నాయని తెలిపారు. జిల్లాలో 1,350 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసే ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయడం కీలక పరిణామమని ఎంపీ పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని పరిశ్రమలు ఏర్పాటై యువతకు పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.24 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులను తీసుకురావడం ద్వారా 20 నుంచి 25 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రాయలసీమను వ్యవసాయ, ఉద్యానవన రంగాలకు హబ్‌గా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొంది స్తోందన్నారు. ఐటీఐలను పరిశ్రమలు దత్తత తీసుకోవాలిజిల్లాలోని ప్రభుత్వ ఐటీఐలను పరిశ్రమలు దత్తత తీసుకుని, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాల్లో యువతకు శిక్షణ ఇవ్వాలని ఎంపీ కోరారు. ఉరవకొండ, అనంతపురం, తాడిపత్రి, హిందూపురంలోని ఐటీఐలను ప్రముఖ సంస్థలు దత్తత తీసుకుని శిక్షణతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

**రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులే లక్ష్యం**

ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ రాయదుర్గం ప్రాంతానికి భారీ పెట్టుబడులు తరలివస్తున్నాయని అన్నారు. పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులతో ప్రాంత రూపురేఖలు మారడంతో పాటు స్థానిక యువతకు పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. 2030 నాటికి పునరుత్పాదక ఇంధన రంగంలో 160 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని సాధించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఇందుకోసం రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఇప్పటికే రూ.6.90 లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించి ఎంవోయూలు, ప్రాజెక్టులు ఉన్నాయని పేర్కొన్నారు. రాయదుర్గం ప్రాంతం అభివృద్ధికి పరిశ్రమలు తమ సీఎస్ఆర్ నిధులను విస్తృతంగా వినియోగించాలని కాలవ శ్రీనివాసులు కోరారు. విద్య, వైద్యం, తాగునీరు, మౌలిక వసతుల కల్పనకు సంస్థలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పరిశ్రమల ఏర్పాటుతో పెట్టుబడులతో పాటు స్థానికులకు ఉద్యోగాలు, రైతులకు ప్రయోజనాలు దక్కేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, ఆర్టీసీ రీజినల్ ఛైర్మన్ పూల నాగరాజు, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా ఎస్పీ పి.జగదీష్, నెడ్‌క్యాప్ వీసీ, ఎండీ కమలాకర్ బాబు, సుజ్లాన్ కంపెనీ ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయకుడిపై అభ్యంతరకర పోస్టులు...!

- డీఎస్పీకి ఆధారాలతో ఫిర్యాదు చేసిన గణేష్ ఉత్సవ సమితి
- చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరిన సమితి



**హిందూపురం టౌన్ -సూర్య వాస్తవం :** హిందువుల ఆరాధ్యదైవమైన  వినాయక స్వామివారి జన్మవృత్తాంతాన్ని అవహేళన చేస్తూ, హిందూ దేవతలు, మత విశ్వాసాలను కించపరిచే విధంగా రూపొందించిన సందేశాలను వాట్సాప్ గ్రూపుల్లో ప్రచారం చేస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ హిందూపురం గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో డీఎస్పీకి ఫిర్యాదు చేశారు. వెంకటేశప్ప అనే వ్యక్తి వివిధ వాట్సాప్ గ్రూపుల్లో వినాయక స్వామివారి జన్మకథను వ్యంగ్యంగా ప్రశ్నిస్తూ, పార్వతీదేవి, పరమశివుడు, వినాయక స్వామి తదితర హిందూ దేవతలు, మత విశ్వాసాలను అవమానించేలా వ్యాఖ్యలతో కూడిన సందేశాలను ఫార్వర్డ్ చేస్తున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. మత విశ్వాసాలపై చర్చించడం, ప్రశ్నించడం వ్యక్తిగత స్వేచ్ఛలో భాగమైనప్పటికీ, ఒక మతానికి చెందిన ఆరాధ్యదైవాలను అవమానకరంగా చిత్రీకరిస్తూ సందేశాలను ఉద్దేశపూర్వకంగా సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేయడం వల్ల భక్తుల మనోభావాలు దెబ్బతినే అవకాశం ఉందని సమితి ప్రతినిధులు తెలిపారు. ప్రస్తుతం గణేష్ ఉత్సవాల సందర్భంగా ప్రజలు శ్రీ వినాయక స్వామివారిని భక్తిశ్రద్ధలతో పూజిస్తున్న సమయంలో ఇలాంటి అభ్యంతరకర సందేశాలను ప్రచారం చేయడం బాధాకరమని వారు పేర్కొన్నారు. ఇలాంటి పోస్టుల వల్ల మతపరమైన ఉద్రిక్తతలు తలెత్తే అవకాశం ఉన్నందున పోలీసులు ఈ అంశాన్ని తీవ్రంగా పరిగ ణించి విచారణ చేపట్టాలని కోరారు. సంబంధిత వాట్సాప్ సందేశాల స్క్రీన్‌షాట్లు, గ్రూప్ వివరాలు తదితర ఆధారాలను పోలీసులకు సమర్పించినట్లు తెలిపారు. సందేశం ఎక్కడి నుంచి వచ్చింది, ఎన్ని గ్రూపుల్లో ఫార్వర్డ్ చేశారు, ఎంతమందికి చేరింది తదితర అం శాలపై సాంకేతికంగా విచారణ జరిపి నిజానిజాలను నిర్ధా రించాలని కోరారు. వెంకటేశప్పపై వర్తించే చట్టపరమైన నిబంధనల ప్రకారం కేసు నమోదు చేసి, సమగ్ర దర్యాప్తు అనంతరం తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గణేష్ ఉత్సవ సమితి తరఫున పోలీసులను కోరినట్లు తెలిపారు. ఈ ఫిర్యాదు ఏ మతానికి వ్యతిరేకంగా కాదని, అన్ని మతాల విశ్వాసాలను గౌరవిస్తూ మత సామరస్యం, ప్రజా శాంతి, పరస్పర గౌరవాన్ని కాపాడటమే తమ ఉద్దేశమని గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు వై.టి.పి. శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు ఆదర్శ్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నిమ్మకాయల రాము, గౌరవ పెద్దలు జేపీకి రాము, రాయల్ గోపాల్, వెంకటేష్, గురుస్వామి రామ్మూర్తి, ప్రధాన కార్యదర్శి టి.కె. బాబు, బజరంగ్‌దళ్‌కు చెందిన నవీన్, బద్రి, నాగరాజు, ప్రాణేష్, రమేష్, అశ్వత్, లోకేష్, విజయ్ తదితరులు, గణేష్ ఉత్సవ సమితి సభ్యులు పాల్గొన్నారు.

# నీళ్లు తాగి బ్రతకమంటున్న జిల్లా కలెక్టర్..

రైతులు ఎలా బతకాలి...?" - ప్రభుత్వం రైతుల సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోవాలి: వైసీపీ
- వెంటనే ఐఏబీ సమావేశం నిర్వహించాలి: కె.వి. రమణ

**అనంతపురం సిటీ - సూర్య వాస్తవం :** ఎల్‌నినో ప్రభావం కారణంగా జిల్లాలో నీటి కొరత ఏర్పడే అవకాశం ఉందని చెబుతూ, హెచ్ఎల్‌సీ, హెచ్ఎన్ఎస్-ఎస్ ద్వారా వచ్చే నీటిని ప్రధానంగా తాగునీటి అవసరాలకు వినియోగించాలని జిల్లా కలెక్టర్ సూచించడం సరికాదన్నారు. భూమిని నమ్ముకుని జీవించే రైతులు, కూలీలు, సాధారణ ప్రజలు పంటలు లేకుండా ఎలా జీవించాలనే విషయాన్ని ప్రభుత్వం ఆలోచించాలని కె వి రమణ పేర్కొన్నారు. గత ఏడాది హెచ్ఎల్‌సీ, హెచ్ఎన్ఎస్ఎస్ ద్వారా జిల్లాకు వచ్చినట్లు చెబుతున్న సుమారు 55 టీఎంసీల నీటిని ఎలా వినియోగించారో, ఎంత నీరు ఎక్కడికి వెళ్లిందో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. హెచ్ఎల్‌సీ పరిధిలో కర్ణాటక ప్రాంతంలో రైతులకు నీటి సరఫరా కొనసాగుతున్నప్పుడు, అనంతపురం జిల్లాలో కనేకల్లు, బొమ్మనహాళ్, గుంతకల్ బ్రాంచ్ కెనాల్ పరిధిలోని సుమారు 35 వేల ఎకరాలకు ఆరుతడి పంటలకు కూడా నీరు ఇవ్వలేమని చెప్పడానికి కారణాలను ప్రభుత్వం స్పష్టం చేయాలని కోరారు. హెచ్ఎల్‌సీ ద్వారా 16 టీఎంసీల నీరు వస్తుందని చెబుతూ, 45 శాతం వరకు నష్టాలు ఉంటాయని



పేర్కొనడం వల్ల వాస్తవంగా జిల్లాకు ఎంత నీరు అందుబాటులో ఉంటుందో ప్రభుత్వం స్పష్టమైన లెక్కలు వెల్లడించాలని అన్నారు. కాలువల ఆధునీకరణ జరగకపోవడం వల్ల నీటి నష్టాలు పెరుగుతున్నాయనే అంశంపై కూడా ప్రభుత్వం దృష్టి పెట్టాలని సూచించారు. హంద్రీ--నీవా ద్వారా జిల్లాకు కేటాయించిన నీరు, శ్రీశైలం జలాశయంలోని నీటి లభ్యత, ప్రోరాటా విధానంలో జిల్లాకు అందుతున్న నీటి వాటాపై అధికారులు స్పష్టత ఇవ్వాలని రమణ కోరారు. నీటి కొరత ఉన్న సమయంలో దిగువకు భారీగా నీటిని విడుదల చేయడంపై కూడా ప్రభుత్వం సమీక్షించాలని అన్నారు. పంటలకు నీరు అందని పరిస్థితుల్లో ఆయకట్టు రైతులకు, ఖరీఫ్‌లో నష్టపోయిన మెట్ట రైతులకు పరిహారం అందించాలని, వలసలను అరికట్టేందుకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. పశు వులకు అవసరమైన మేత సరఫరాపైనా స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో వెంటనే ఐఏబీ సమావేశం నిర్వహించి, ప్రజాప్రతినిధులు, రైతులు, అధికారులు, రైతు సంఘాల ప్రతినిధుల సూచనలు తీసుకోవాలని రమణ కోరారు. ముందస్తు చర్యలు తీసుకోకపోతే అనంతపురం జిల్లా తీవ్ర నీటి సంక్షోభాన్ని ఎదుర్కొనే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

### జూనియర్ డాక్టర్ల స్టైపెండ్ పెంపు అంశంపై

## జగన్‌మోహన్‌రెడ్డికి మంత్రి సత్య కుమార్ యాదవ్ ఘాటు కౌంటర్



**దొరవారిసత్రం- సూర్య వాస్తవం:** జూనియర్ డాక్టర్లకు ప్రతి ఏటా 15% చొప్పున స్టైపెండ్ పెంచడం సముచితం కాదని, తమిళనాడు,కేరళ రాష్ట్రాల తరహాలో ఏటా 3 నుంచి 4 శాతం మేర పెంపు చేయడమే సరైనదని 2022 నవంబర్‌లో అప్పటి వైసీపీ ప్రభుత్వమే అధికారికంగా మెమో జారీ చేసిందని మంత్రి గుర్తుచేశారు. అలాంటప్పుడు నేడు అదే అంశంపై తమ ప్రభుత్వం జూనియర్ డాక్టర్లకు న్యాయం చేసిందంటూ పాత జీవోలను ప్రస్తావిస్తూ గొప్పలు చెప్పుకోవడం ఎంతవరకు సమంజసమని జగన్‌రెడ్డిని ఆయన ప్రశ్నించారు. అప్పుడు ఒక మాట చెప్పి,ఇప్పుడు మరో మాట చెప్పడం ద్వారా వాస్తవానికి, అబద్ధానికి మధ్య తేడా ఏమిటో జగన్‌రెడ్డియే స్పష్టం చేయాలని అన్నారు. కూటమి ప్రభుత్వం మాత్రం జూనియర్ డాక్టర్ల సమస్యల పట్ల సానుకూలంగా స్పందిస్తూ, వారి న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి నిబద్ధతతో కృషి చేస్తోందని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. తమ ప్రభుత్వమే జారీ చేసిన 2022 మెమోకు జగన్‌రెడ్డి సమాధానం చెప్పగలరా అని నిలదీసిన మంత్రి,తమ చిత్తశుద్ధిని ప్రశ్నించే అర్హత ఆయనకు ఎక్కడిదని నిష్కర్షగా వ్యాఖ్యానించారు.

## సమ్మె విరమించి మంత్రి సత్యకుమార్‌ను కలిసిన జూడా ప్రతినిధులు



**దొరవారిసత్రం- సూర్య వాస్తవం:** అమరావతిలో జూనియర్ డాక్టర్ల (జూడా) ప్రతినిధులు సమ్మె విరమించి మంగళవారం రాష్ట్ర వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ని కలిశారు.ఈ సందర్భంగా జూడాల స్టైఫండ్ పెంపు, రిటైర్మెంట్ వయసు,నాన్ క్లినికల్ పోస్టుల్లో ఎంఎస్సీ, పీహెచ్‌డీ అభ్యర్థుల నియామకం తదితర అంశాలపై చర్చించారు. జూడాల డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తుందని మంత్రి తెలిపారు. స్టైఫండ్ అంశంపై ఆరోగ్యశాఖ కార్యదర్శి ఆధ్వర్యంలో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి, జూడా ప్రతినిధులతో చర్చించిన అనంతరం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి,ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న విధానాలను పరిగణనలోకి తీసుకుని తగిన నిర్ణయం తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు.ప్రజల ఆరోగ్య ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సమ్మె విర మించిన జూడా ప్రతినిధులకు మంత్రి సత్యకుమార్ కృతజ్ఞతలు తెలిపారు.వారి సమస్య లను చర్చల ద్వారా పరిష్కరించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ భరోసా ఇచ్చారు.

## హెచ్‌ఐవి/ఎయిడ్స్ పై అవగాహన





**దొరవారిసత్రం -సూర్య వాస్తవం:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాల మేరకు తిరుపతి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, దిశా విభాగం సహకారంతో మంగళవారం నవజీవన్ ఆర్గనైజేషన్-సి.సి-పి.యు ప్రాజెక్టు ఆధ్వర్యంలో "ఇంటెన్సిఫైడ్ ఐ.ఇ.సి క్యాంపెయిన్"కార్యక్రమం ద్వారా మన సంస్కృతి కళా సంస్థ వారిచే హెచ్‌ఐవి/ఎయిడ్స్ పై అవగాహన సదస్సును దొరవారిసత్రం మండలంలోని కుప్పారెడ్డిపాళెం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మన సంస్కృతి కళా సంస్థ వారు మాట్లా డుతూ, హెచ్‌ఐవి/ ఎయిడ్స్ వ్యాప్తి కారకాలు, ఎలా వ్యాపించదు, లక్షణాలు, అవి రాకుండా ఉండాలంటే ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, వ్యాధిగ్రస్తులు పట్ల వివక్షత, చిన్న చూపు లేకుండా ఎలాగ సమాజంలో కలిసి జీవించాలి,సుఖ వ్యాధులు మరియు చికిత్స గురించి, డ్రగ్స్ వాడకం వలన కలిగే ఇబ్బందులు, కండోమ్ యొక్క ఉపయోగం గురించి, హెచ్‌ఐవి/ఎయిడ్స్ యాక్ట్ 2017, ఏ.ఆర్.టి మందులు, ఎ.పి.శాక్స్ యాప్, క్యు.ఆర్ కోడ్,సెల్ఫ్ రిస్క్ అసెస్ మెంట్,టోల్ ఫ్రీ నెంబర్ 1097 గురించి తెలుపుతూ, మీ ద్వారా తెలియని వాళ్లకు తెలియజేయమని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళా సంస్థ బృందం సభ్యులు కె.రెడ్డప్ప,యన్.సుబ్రహ్మణ్యం,పి. అంజయ్య, పి.పూమణి, యన్.శారద, ప్రాజెక్టు మేనేజర్ కె.బాలాజి, ఓ.ఆర్.డబ్ల్యూలు కె.జయశ్రీ, ఆర్.భువ నేశ్వరి, పి.ఇ లు, 90 మంది ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీశైలం విషాద ఘటనపై

# మంత్రి సత్యకుమార్ యాదవ్ దిగ్భ్రాంతి



**దొరవారిసత్రం- సూర్య వాస్తవం:** శ్రీశైలంలో ధర్మవరం నియోజకవర్గానికి చెందిన ఒకే కుటుంబ సభ్యులు మృతి చెందిన విషాద ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య,కుటుంబ సంక్షేమ,వైద్య విద్య శాఖ మంత్రి, సత్యకుమార్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఘటనపై సమాచారం అందిన వెంటనే నంద్యాల జిల్లా కలెక్టర్,ఎస్పీలతో మంత్రి ఫోన్‌లో మాట్లాడి పరిస్థితిని తెలుసుకున్నారు. మృతదేహాల తరలింపు,అధికారిక లాంఛనాలు,బాధిత కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలను ఎలాంటి జాప్యం లేకుండా అందించా లని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితం ఎంతో విలువైనది.జీవితంలో ఎలాంటి సమస్య ఎదురైనా దానికి పరిష్కారం ఉంటుంది.సమస్యలను మనసులోనే దాచుకోకుండా కుటుంబ సభ్యులు, స్నేహితులు, నమ్మకమైన వ్యక్తులతో పంచుకోవాలి. కష్టకాలంలో ఒంటరిగా బాధపడ కుండా ఇతరుల సహాయం తీసుకోవాలి.ఆవేశంలో జీవితాన్ని ముగించుకునేలా తీవ్రమైన నిర్ణయాలు తీసుకోవద్దు" అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.శ్రీశైలం ఘటనలో మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం,అధికార యంత్రాంగం అవసరమైన సహాయ సహకారాలు అందించేలా చర్యలు కొనసాగుతున్నాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. మృతుల కుటుంబ సభ్యులకు ఈ తీరని విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రార్థించారు.

# విద్యార్థినుల భద్రతే లక్ష్యం

- మహిళా పోలీసుల ఆధ్వర్యంలో విస్తృత అవగాహన
- తిరుపతి శ్రీ పద్మావతి పాలిటెక్నిక్ మహిళా కళాశాలలో అవగాహన సదస్సు.
- మహిళలు,చిన్నారులపై జరిగే నేరాలు, సైబర్ నేరాలపై విద్యార్థినులకు అవగాహన.
- బాల్య వివాహాలు,సోషల్ మీడియా దుష్ప్రభావాలు,మహిళల భద్రతా యాప్స్‌పై వివరాలు.
- లక్ష్య సాధన దిశగా చదువుపై దృష్టి సారించాలని విద్యార్థినులకు సూచన





**దొరవారిసత్రం -సూర్య వాస్తవం:** తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు ఆదేశాల మేరకు, తిరుపతి మహిళా పోలీస్ స్టేషన్ అదనపు ఎస్పీ ఎం.శ్రీలత ఆధ్వర్యంలో, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎం.థమీమ్ అహ్మద్ మంగళవారం తిరుపతిలోని శ్రీ పద్మావతి పాలిటెక్నిక్ మహిళా కళాశాలలో విద్యార్థినుల కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు,బాల్య వివాహాలు, చైల్డ్ పోర్నోగ్రఫీ, సైబర్ నేరాలు, సోషల్ మీడియా దుష్ప్రభావాలు, అపరిచితులు, చెడు స్నేహితుల వల్ల ఎదురయ్యే ప్రమాదాలు, అధికంగా సెల్‌ఫోన్ వినియోగం వల్ల కలిగే అనర్థాలు వంటి అంశాలపై సమగ్రంగా అవగాహన కల్పించారు. అదేవిధంగా మహిళల భద్రత కోసం అందుబాటులో ఉన్న సేఫ్టీ యాప్స్,డయల్-112,మహిళల హెల్ప్‌లైన్-181,చైల్డ్ హెల్ప్‌లైన్-1098,సైబర్ హెల్ప్‌లైన్-1930 వంటి అత్యవసర సేవల గురించి వివరించారు. ఏవైనా వేధింపులు,సైబర్ మోసాలు లేదా అనుమానాస్పద పరిస్థితులు ఎదురైనప్పుడు భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ శ్రీమతి ఎం.శ్రీలత మాట్లాడుతూ, విద్యార్థినులు తమ జీవిత లక్ష్యాలపై దృష్టి సారించి, క్రమశిక్షణతో చదువుకుంటూ ఉన్నత భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు.సైబర్ ప్రపంచంలో అప్రమత్తంగా ఉండటంతో పాటు సోషల్ మీడియాను బాధ్యతా యుతంగా వినియోగించాలని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో 300 మంది విద్యార్థినులు, అధ్యాపకులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు మహిళలు, బాలికలు విద్యార్థినుల భద్రతపై అవగాహన పెంపొందించేందుకు తిరుపతి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**- కసాపురం ఎస్.ఐని అనుమతి కోరిన నరసాపురం గ్రామంప్రబోధ సేవ సమితి**



**గుత్తి - సూర్య వాస్తవం :** గుంతకల్ మండలం నరసాపురం ప్రబోధ సేవా సమితి శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు తేదీ 4-9-2026 నుండి 11-9-2026 వరకు అనగా ఎనిమిది రోజులు పూజా కార్యక్రమం ఏడవ రోజు ఊరేగింపు అనుమతి గురించి నర్సాపురం గ్రామంలో ప్రతి సంవత్సరము జరుగు కృష్ణాష్టమి వేడుకలు ఈ సంవత్సరం కూడా 4-9- 26 నుండి 11-9-26 వరకు అనగా ఎనిమిది రోజులు చివరి రోజు పల్లకి ఊరేగింపు ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక వారి ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నరసాపురం గ్రామంలో జరుగును. ఊరేగింపు కార్యక్రమంలో మైకులు ద్వారా భక్తి పాటలు,భగవ ద్గీత శ్లోకాలు,చిన్నపిల్లల నృత్యాలు మాత్రమే జరుగుతాయి 11-9-26వ తేదీన మధ్యాహ్నం రెండు గంటల నుండి గ్రామ వీధులలో శ్రీ కృష్ణ పల్లకి ఉత్సవ ఊరేగింపు జరుపుతాము కావున దయగల వారు మా మీద దయ ఉంచి ఈ ఉత్సవ ఊరేగింపు మంజూరు చేయవలసిందిగా మిక్కిలి ప్రార్థిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమానికి నరసాపురం ప్రబోధ సేవ సమితి, గ్రామా ప్రజలు.

## 28న శ్రీ గుడ్లవీరభద్రస్వామి ఆలయంలో రాఖీపౌర్ణమి హరికథ



**పామిడి - సూర్య వాస్తవం:** ఈనెల 28న శుక్రవారం శ్రావణపౌర్ణమి, రాఖీపౌర్ణమి సందర్భంగా పామిడి మండలం తంబళ్లపల్లి రామపొలిమేర ప్రాంతంలో పెద్దవడు గూరుకు అతి సమీపంలో వెలసిన శ్రీగుడ్ల వీరభద్రస్వామి దేవాలయంలో సోదర సోదరీమణుల రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించబడును. రాఖీ పౌర్ణమి సందర్భంగా రక్షాబంధన్ కార్యక్రమం ప్రారంభమగును.సాయంత్రం 6:45 కు డాక్టరేట్ సప్పా భారతి భాగవతార్, ఏలూరు వారిచే హరికథ గానామృతం నిర్వచించబడును. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా రెవెన్యూశాఖ అధికారి మలోల, జేఎస్టీయూ డాక్టర్ దుర్గాప్రసాద్, ప్రఖ్యాత కలిగిన రంగస్థలం కళాకారులు దూపంరామకృష్ణ, ధూపంతేజ పాల్గొనుచున్నారు. కావున ఈపవిత్రమైన కార్యక్రమానికి సోదర సోదరీ మణులు, కుటుంబ సభ్యులు, భక్తులు, ప్రజలందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంత చేయవలసిందిగా శ్రీగుడ్ల వీరభద్రస్వామి ఆలయకమిటీ, భక్తాదులు విజ్ఞప్తి చేశారు.

### ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ రద్దు చేయకపోతే

## ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం

### - యూటీఎఫ్ డిమాండ్




**కదిరి - సూర్య వాస్తవం :** విద్యా హక్కు చట్టం సెక్షన్ 23(1) ను సవరించి, ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్షలు రద్దు చేయాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టెట్ రద్దుపై యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన దశల వారీ పోరాటాల్లో భాగంగా కదిరి పట్టణంలోని ఎంఆం సీ కార్యాలయం ఎదుట యూటీఎఫ్ కదిరి డివిజన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా యూటీఎఫ్ నాయకులు మాట్లాడుతూ అనేక సంవత్సరాల పాటు విద్యార్థులకు విద్యాబోధన చేస్తూ వారిని ఉన్నత పౌరులుగా తీర్చి దిద్దుతున్న ఉపాధ్యాయులను టెట్ పేరుతో భయభ్రాంతులకు గురి చేస్తూ వారి యొక్క బోధనపై ప్రభావం చూపేలా చేయడం సరికాదని అభిప్రాయపడ్డారు. అందువల్ల విద్యాహక్కు చట్టం సెక్షన్ 23(1) ని సవరించి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్షలను రద్దుచేసే విధంగా ఈరోజు తమిళనాడు ప్రభుత్వం చేసిన విధంగానే మన రాష్ట్ర ప్రభుత్వం కూడా వెంటనే అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి నివేదించాలని డిమాండ్ చేశారు. యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ తాహెర్ వలి మాట్లాడుతూ ఒకవేళ ఉపాధ్యాయులకు టెట్ తప్పనిసరి చేయాలని అనుకుంటే ప్రభుత్వం నిన్న విడుదల చేసిన స్పెషల్ టెట్ నోటిఫికేషన్ లో ఉపాధ్యాయులందరికీ పాస్ మార్కులు 40% కి తగ్గింపు చేయాలని, ఉపాధ్యాయులు బోధించే సబ్జెక్టు వారిగా పరీక్షలు నిర్వహించే విధంగా సిలబస్‌లో మార్పు చేయాలని, అదేవిధంగా సీనియర్ ఉపాధ్యాయులను దృష్టిలో ఉంచుకొని టెట్ పరీక్షను ఆన్లైన్లో కాకుండా ఆఫ్ లైన్ విధానంలోనే నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ సత్యసాయి జిల్లా కార్యదర్శులు మల్లికార్జున , రవివర్ధన్ రెడ్డి, ఆడిట్ కమిటీ కన్వీనర్ సునీల్ కుమార్, హనీఫ్ , నాగరాజు , రమణ నాయక్ , లక్ష్మీ ప్రసాద్, ఖాజా మోహియోద్దీన్, ఖాదర్ బాషా, రియాజ్, యుగంధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కంగనాతో గొడవపై తాప్సీ ఫైర్..
## ఆ ప్రశ్నలు ఆపితేనే వివాదం ముగుస్తుంది!



బాలీవుడ్ ఫైర్‌బ్రాండ్, బీజేపీ ఎంపీ కంగనా రనౌత్, విలక్షణ నటి తాప్సీ మధ్య మాటల యుద్ధం గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. కొంతకాలంగా వీరిద్దరి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటోంది. తాజాగా ఈ వివాదంపై తాప్సీ మరోసారి స్పందించారు. అయితే ఈసారి ఆమె తన అసహనాన్ని మీడియాపై ప్రదర్శించడం గమనార్హం. తమ మధ్య గొడవ ఇంకా రగులుతూనే ఉండటానికి మీడియానే కారణమని ఆమె ఆరోపించారు.

**వివరాల్లోకి వెళితే...**

తాప్సీ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'గాంధారి'. మంగళవారం ముంబైలో ఈ సినిమా ట్రైలర్ లాంచ్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఓ విలేకరి, కంగనాతో ఆమెకున్న వివాదం గురించి ప్రశ్నించారు. దీనికి స్పందించిన తాప్సీ, మీడియా తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. "ఈ విషయాన్ని మీరెందుకు ముగియనివ్వరు? మా ఇద్దరినీ ఈ ప్రశ్న అడగడం ఆపినప్పుడే ఈ వివాదం ముగుస్తుంది. బహుశా ఇదంతా చూసి మీరంతా ఆనందిస్తున్నట్టున్నారు. అందుకే పదే పదే అవే ప్రశ్నలు అడుగుతున్నారు. మీరు ఇలాంటి ప్రశ్నలు అడగటం ఆపేస్తే ఈ గొడవ ఎప్పుడో ముగిసిపోయేది" అని తాప్సీ ఘాటుగా సమాధానమిచ్చారు.

**ఇటీవల రాజుకున్న వివాదం**

కొద్ది రోజుల క్రితం ఓ ఇంటర్వ్యూలో తాప్సీ, కంగనాతో తనకున్న సంబంధం గురించి మాట్లాడుతూ.. ఆమె మాట్లాడే తీరు ఆమె పెంపకాన్ని ప్రతిబింబిస్తుందని వ్యాఖ్యానించారు. దీనిపై కంగనా తీవ్రంగా స్పందించారు. పేరు ప్రస్తావించకుండా తాప్సీని "సస్తీ కాపీ" (చౌకబారు నకలు) అని విమర్శిస్తూ ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ పోస్ట్ పెట్టారు. "ఓ సస్తీ కాపీ తన బి-గ్రేడ్ సినిమాతో ముందుకొచ్చింది. కానీ ఎప్పటిలాగే మీడియాలో హెడ్‌లైన్ మాత్రం కంగనా రనౌత్ గురించే. నా తల్లిదండ్రులు, వారి పెంపకాన్ని అపహాస్యం చేసే స్థాయికి దిగజారింది. నా తల్లిదండ్రులలాగా ఒరిజినల్‌ను కనలేకపోయారని ఆమె తల్లిదండ్రులను నేను కూడా అడగాలనుకుంటున్నాను. ఎందుకు ఇంత చీప్ కాపీ?" అంటూ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తాను రాజ్‌పుత్ జమీందార్ కుటుంబం నుంచి వచ్చినా, సొంతంగా ఎదగాలని నిర్ణయించుకున్నానని, దానికోసం తన తల్లిదండ్రులను నిందించడం దారుణమని అన్నారు. అయితే, ఆ తర్వాత కంగనా ఆ పోస్ట్‌ను డిలీట్ చేశారు. 2019లో కంగనా సోదరి రంగోలి చందేల్, తాప్సీని తొలిసారి "సస్తీ కాపీ" అని సోషల్ మీడియాలో సంబోధించడంతో వీరి మధ్య వివాదం మొదలైంది. అప్పటి నుంచి ఏదో ఒక రూపంలో ఈ మాటల యుద్ధం కొనసాగుతూనే ఉంది. తాజాగా తాప్సీ చేసిన వ్యాఖ్యలతో ఈ వివాదం మరోసారి బాలీవుడ్‌లో చర్చనీయాంశంగా మారింది.

# 'టాక్సిక్' దర్శకురాలు
# ఎమోషనల్.. యశ్ నన్ను నమ్మాడు!



**'టాక్సిక్' ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో భావోద్వేగానికి లోనైన డైరెక్టర్ గీతూ మోహన్‌దాస్**

**చిన్నప్పుడు చదువులో తాను ఫెయిల్ అయ్యేదాన్నని వెల్లడి**

**"బెస్ట్ బేకర్ అవ్వు" అని తన తండ్రి ఇచ్చిన సలహా ఎప్పటికీ గుర్తుంటుందని వ్యాఖ్య**

ఎవరూ నమ్మని సమయంలో యష్ తనపై నమ్మకం ఉంచారని కృతజ్ఞతలు రాకింగ్ స్టార్ యశ్ కథానాయకుడిగా నటిస్తున్న 'టాక్సిక్: ఏ ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్ అప్స్' సినిమాతో రేపు (ఆగస్టు 26) ప్రేక్షకుల ముందుకు రాబోతున్న డైరెక్టర్ గీతూ మోహన్‌దాస్, తన తండ్రి తనకు ఇచ్చిన ఒక అమూల్యమైన సలహాను గుర్తుచేసుకున్నారు. చెన్నైలో జరిగిన ఈ సినిమా ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో ఆమె మాట్లాడుతూ, తన సినీ ప్రయాణంలో ఎదురైన అనుభవాలను, హీరో యశ్ తనపై ఉంచిన నమ్మకాన్ని పంచుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. తన ప్రసంగాన్ని మొదలుపెడుతూ, "నేను నాలుగన్నరేళ్ల వయసులో సినిమా రంగంలోకి వచ్చాను. అక్కడి నుంచి ఇక్కడి వరకు నా ప్రయాణాన్ని గుర్తు చేసుకుంటున్నాను. నేను స్కూల్లో చాలా యావరేజ్ స్టూడెంట్‌ని. అన్నింటిలోనూ ఫెయిల్ అయ్యేదాన్ని. నన్ను ఎవరూ ఏ ఆటకూ ఎంచుకునేవారు కాదు. ఒకరకంగా నేను పూర్తిగా విఫలమయ్యాననే చెప్పాలి" అని గీతూ తెలిపారు. ఆ సమయంలో తన తండ్రి చెప్పిన మాటలు తనలో నిలిచిపోయాయని అన్నారు. "'నువ్వు ఏం చేయాలనుకుంటున్నావు? అన్నీ ఫెయిల్ అవుతున్నావు కదా, ఏమవ్వాలనుకుంటున్నావు?' అని నాన్న అడిగారు. దానికి నేను 'బేకర్' అవుతానని చెప్పాను. అప్పుడు ఆయన, 'అయితే సరే, ఆ పట్టణంలో నువ్వే అత్యుత్తమ బేకర్‌గా నిలవాలి' అని చెప్పారు. ఆ మాట నా మదిలో నాటుకుపోయింది" అని ఆమె వివరించారు. ఆ సలహా వల్లే తాను ఏ పని చేసినా, ఎక్కడికి వెళ్లినా గుర్రానికి గంతలు కట్టినట్లుగా కేవలం తన లక్ష్యంపైనే దృష్టి పెట్టానని గీతూ పేర్కొన్నారు. "చుట్టూ ఉన్న శబ్దాలను పట్టించుకోలేదు. నన్ను ఎవరూ నిరుత్సాహపరచకుండా చూసుకున్నాను. నేను నా గమ్యాన్ని చేరాల్సిందే అని అనుకున్నాను" అని అన్నారు. ఇదే వేదికపై, తనను ఎవరూ నమ్మని రోజుల్లో హీరో యశ్ తనపై నమ్మకం ఉంచారని చెబుతూ ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

"ఈ రోజు నేను ఒకటి చెప్పగలను. నా చిన్నప్పటి నుంచి ఇప్పటి వరకు నా ప్రయాణంలో, ప్రపంచంలో అందరికంటే యశ్ నన్ను నమ్మారు. నా కృతజ్ఞతను మాటల్లో చెప్పలేను. ఎందుకంటే అది ఒక ప్రతిధ్వని లాంటిది. ఒకరు నమ్మకంతో చప్పట్లు కొడితే, ఆ చప్పట్లను ప్రపంచం అనుసరిస్తుంది. ఆయన నన్ను నమ్మిన తర్వాతే, అందరూ నమ్మడం మొదలుపెట్టారు. అది ఒక గొలుసుకట్టు ప్రతిచర్యలా మారింది. ఆ మొదటి స్వరాన్ని నేను ఎప్పటికీ మర్చిపోలేను" అని గీతూ మోహన్‌దాస్ ఉద్వేగంగా తన ప్రసంగాన్ని ముగించారు.






# ఫాలో ఆన్ ముంగిట లంక



కొలంబో, 8 పరుగులకు 2 వికెట్ల ఓవ్నట్ స్కోర్తో మూడో రోజు ఆటను కొనసాగించిన శ్రీలంకకు ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. కామిల్ మిషారా(19)ను ప్రసిధ్ కృష్ణ ఔట్ చేయగా.. కామిందు మెండీస్తో కలిసి పసిందు సూర్య బండార ఇన్నింగ్స్ను ముందుకు నడిపించాడు. ఈ క్రమంలో అతను 76 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. 87 పరుగుల భాగస్వామ్యంతో క్రీజులో పాతుకుపోయిన ఈ జోడీని ప్రసిధ్ కృష్ణ విడదీసాడు.కామిందు మెండీస్(32)ను క్యాచ్ ఔట్గా పెవిలియన్ చేర్చాడు.వర్షం అంతరాయం కలిగించడంతో రెండో సెషన్ ఆలస్యంగా ప్రారంభమైంది. సెకండ్ సెషన్ ఆరంభంలోనే ధనంజయ డిసిల్వా(8)ను మానవ్ సుతార్ పెవిలియన్ చేర్చాడు. దాంతో శ్రీలంక 137 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది.

ఈ పరిస్థితుల్లో సోనాల్ దినుషాతో కలిసి పసిందు జట్టును ఆదుకునే ప్రయత్నం చేశారు.సెంచరీ దిశగా సాగిన పసిందును జడేజా క్లీన్ బౌల్ చేశాడు.ఆ వెంటనే నిరోషన్ డిక్వెల్లా(0)ను సిరాజ్ డకౌట్గా పెవిలియన్ చేర్చాడు. కేశర నువాంతతో కలిసి సోనాల్ దినుషా పోరాడాడు. తొలి టెస్ట్ ఫామ్ను కొనసాగిస్తూ.. 82 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు.ఆఖరి సెషన్లోనూ ఈ జోడీ ఆచితూచి ఆడింది. 57 పరుగుల భాగస్వామ్యంతో ప్రమాదకరంగా మారిన ఈ జోడీని మానవ్ సుతార్ విడదీసాడు. ఈ వికెట్తో 20 వికెట్ల మైలురాయి అందుకున్నాడు. లాహిరు కుమారా ఆచితూచి ఆడగా.. సొనాల్ దినుషా తనదైన శైలిలో బ్యాటింగ్ చేశాడు. మరో వికెట్ పడకుండా ఈ ఇద్దరూ జాగ్రత్త పడటంతో శ్రీలంక 265/8 స్కోర్ వద్ద మూడో రోజు ఆటను ముగించింది.లంక ఇన్నింగ్స్ 84వ ఓవర్ జరుగుతుండగా కొలంబోలో వర్షం కురిసింది. మైదానం తడవడంతో ఆటను కొనసాగించే పరిస్థితి లేకపోవడంతో అంపైర్లు మూడో రోజు ఆట ముగిసినట్లు ప్రకటించారు.భారత బౌలర్లలో ప్రసిధ్ కృష్ణ 3, మానవ్ సుతార్ 3 మూడేసి వికెట్లు తీయగా.. మహమ్మద్ సిరాజ్, రవీంద్ర జడేజా తలో వికెట్ పడగొట్టారు.

అరంగేట్ర స్పిన్నర్ సారాన్ష్ జైన్ ఒక్క వికెట్ తీయలేకపోయాడు. శ్రీలంక ఇంకా 238 పరుగుల వెనుకంజలో ఉంది. నాలుగో రోజు ఆటలో వీలైనంత త్వరగా శ్రీలంకను ఆలౌట్ చేసి భారత్ బ్యాటింగ్కు దిగే అవకాశం ఉంది. ఒక సెషన్ పాటు బ్యాటింగ్ చేసి 300 ప్లస్ లక్ష్యాన్ని శ్రీలంక ముందు ఉంచి విజయం కోసం ప్రయత్నించే అవకాశం ఉంది.

**స్కోరు బోర్డు**

భారత్ తొలి ఇన్నింగ్స్: 503/9 డిక్లేర్డ్ (పడిక్కల్ 117, జురెల్ 115 , పంత్ 63 , గిల్ 50 , జడేజా 43 ; అసితా ఫెర్నాండో 4/106)

శ్రీలంక తొలి ఇన్నింగ్స్ : 265/8 (సోనాల్ దినుషా 85 బ్యాటింగ్, సూర్యబండార 80; ప్రసిద్ధ కృష్ణ 3/47 మానవ్ సుతార్ 3/87 )



# సీఎస్కేలో వాటా కోరిన ధోనీ?

**చెన్నై :** ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ అంటే ధోనీ.. ధోనీ అంటే చెన్నై సూపర్ కింగ్స్. ఈ ఫ్రాంచైజీతో ధోనీకి చాలా ప్రత్యేకమైన అనుబంధం ఉంది. కొంత కాలంగా అతడి ఐపీఎల్ రిటైర్మెంట్ పై వార్తలు వస్తున్నా ఆటగాడిగా కొన సాగుతున్నాడు. ఒకవేళ ధోనీ రిటైరైనా కూడా సీఎస్కేలోనే ఏదో ఒక రోల్ లో ఉండడం ఖాయం. ఈ నేపథ్యంలో ఆసక్తికరమైన విషయం వెలుగులోకి వచ్చింది. ధోనీ చెన్నై సూపర్ కింగ్స్ లో వాటాను కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపినట్లు సమాచారం.సీఎస్కే షేర్లకు డబ్బులు చెల్లించేందుకు కూడా ధోనీ సిద్ధమైనట్లు తెలుస్తోంది. ధోనీ 25 శాతం షేర్లను అడిగాడని, సీఎస్కే మాత్రం 3 శాతం మాత్రమే ఆఫర్ చేసిందని, దాంతో ధోనీ 20 శాతం షేర్లకు తగ్గాడని ఓ నివేదిక పేర్కొంది. చివరకు ధోనీ 18 శాతం షేర్లు అడగ్గా.. సీఎస్కే 5.5 శాతం కంటే ఎక్కువ ఇచ్చేది లేదని స్పష్టం చేసిందనీ తెలుస్తోంది. అయితే ఈ చర్చలు విఫలమయ్యాయని, ధోనీకి, సీఎస్కే మేనేజ్మెంట్ మధ్య ఏళ్ల తరబడి ఉన్న సంబంధం తెగిపోయే అవకాశముందని వార్తఃలు వస్తున్నాయి.గత కొన్నేళ్లుగా ధోనీని సంప్రదించకుండానే ఆటగాళ్ల ఎంపిక జరుగు తుందనే వాదన ఉంది. అంతేకాకుండా 18 ఏళ్ల పాటు జట్టుకు హెడ్ కోచ్గా సేవలందించిన స్టీఫెన్ ఫ్లెమింగ్ కూడా ఇటీవలే జట్టును వీడాడు.ఈ డీల్ కుదరక పోవడంతో పాటు, గత కొన్ని సీజన్లుగా ఆటగాళ్ల ఎంపిక వంటి కీలక నిర్ణయాల్లో ధోనీని సంప్రదించ చకపోవడం వంటి పరిణామాల వల్ల యాజ మాన్యంతో ధోనీకి ఉన్న సుదీర్ఘ అనుబంధంలో కొంత సందిగ్ధత నెలకొన్నట్లు ప్రచారం జరుగుతోంది. యాజ మాన్యంగానీ, ధోనీగానీ ఈ వాటాల అంశంపై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.

# ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించడమే కాంగ్రెస్ లక్ష్యం

**-క్రీడలు కేవలం పోటీ మాత్రమే కాదు. యువత భవిష్యత్ తీర్చిదిద్దే ఒక శక్తివంతమైన వేదిక**

**-ఏపిసిసి స్పోర్ట్స్ సెల్ రాష్ట్ర చైర్మన్ జి.వి.వి.యస్. కమలాకరరావు**



**రాయచోటి-సూర్య వాస్తవం:** గత పది సంవత్సరాలుగా రాష్ట్రంలో క్రీడాకారుల ప్రోత్సాహకాలు, డియస్సీ నియామకాల్లో తీవ్ర అన్యాయం జరిగిందని ఏపి సిసి స్పోర్ట్స్ సెల్ రాష్ట్ర చైర్మన్ జీ.వి.వి. ఎస్.కమలాకర రావు అన్నారు. పిసిసి అధ్యక్షురాలు షర్మిలారెడ్డి ఆదేశాల మేరకు, డిసిసి అధ్యక్షుడు గాజుల భాస్కర్ ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లాకాంగ్రెస్ స్పోర్ట్స్ కమిటీ ఏర్పాటు చేయడానికి రాయ చోటికి విచ్చేసిన కమలాకర రావుఏర్పాటుచేసిన మీడి యా సమావేశంలో ఆయన మాట్లాడుతూ డియస్సి నియామకాలలో సరైన న్యాయం జరగలేదని అర్హతలుఉన్నక్రీడాకారులకు అన్యాయం జరిగిందని అనేకసార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినవారుస్పందించకపోవడంచాలాబాధాకరమనా న్నరు. క్రీడాకారుల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వారి తరఫున బలమైన స్వరం గా నిలబడేందుకు, కాంగ్రెస్ పార్టీస్పోర్ట్స్ సెల్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తుందని చెప్పారు. నెల్లూరు నుంచి ప్రారంభిం చిన ఈ కమిటీలు రాష్ట్రం లోని ప్రతి జిల్లాలో, నియోజకవర్గంలో స్పోర్ట్స్ కమిటీలు ఏర్పాటు చేసి జిల్లాలవారీగాపోరాటం చేస్తామని ఆయనఅన్నారు. క్రీడలు అంటే కేవలం పోటీ మాత్రమే కాదని యువత భవిష్యత్ తీర్చిదిద్దే ఒక శక్తి వంతమైన వేదిక అని, యువతకు, యువ క్రీడాకారులకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామ న్నారు. రాయచోటి నియోజవర్గం ఇంచార్జ్ ఆర్.అమీర్ తో కలిసి మార్నింగ్ రాయచోటి లో ఉన్న గ్రౌండ్స్‌కి వెళ్లారు. చాలామంది క్రీడాకారులతో కలవడం జరిగిందని చెప్పారు. రాయలసీమలోని జిల్లాలు ఎంత దారుణమైన పరిస్థితిలో క్రీడారంగం ఉందంటే ఎక్కడా కూడా క్రీడా మౌలికసదుపాయాలు, క్రికెట్ గ్రౌండ్ ఇండోర్ సదుపా యాలు, రన్నింగ్ ట్రాక్,ఇతర క్రీడా ప్రాంగణాల అభివృద్ధి జరగలేదన్నారు. అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో నిర్వహించిన 'ఆడుదాం ఆంధ్ర' క్రీడా పోటీల్లో సుమారు కొన్ని కోట్ల రూపాయలకు పైగా నిధుల దుర్వినియోగం జరిగిందనే ఆరోపణలే క్రీడాశాఖలో ఆర్కే రోజా స్కామ్‌గా మారిందని ఆయన ఘాటుగా విమర్శించారు. స్పోర్ట్స్ లో ఇప్పటివరకు ఏం జరిగిందో తెలియదు కానీ,ఆ 100 కోట్లు ఏం చేశారో మాజీ మంత్రి రోజానే చెప్పాలి అన్నారు. ఆమె చెప్పకపోవడానికి కారణం బిజెపి గవర్నమెంట్ పూర్తిగా సహకరి స్తుందన్నారు.ఒక మినిస్ట్రీ రాజీనామా చేయించడం అంటే మన ప్రైమ్ మినిస్టర్ ఆఫ్ ఇండియా మోడీ తప్పు చేశానని డైరెక్టుగా ఒప్పుకున్నట్టే.. కానీ తప్పు చేస్తే ఇలా రాజీనామాలు చేయించడం కాదు. మన అదృష్టం ఏంటంటే ప్రజలం దరికీ తెలిసింది కనుక మార్పు అనేది 100 శాతం వస్తాది. రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం 100 కి1000శాతం ఖాయమన్నారు. అలాగే రాహుల్గాంధీజీ ప్రధాని అవుతారని సుపరిపాలన అందిస్తానని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఏపీసీసీ రాష్ట్ర కార్యదర్శి వివేక్, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ అమీర్ భాష, జనరల్ సెక్రెటరీ సమీరుద్దీన్, నాయకులు ఖాదర్ ఖాన్, మస్తాన్, మహమ్మద్ రఫిక్, స్వానజా రెడ్డి, రియాజ్, ఖాజా, మాబుఅలీ, చంటి తదితరులు పాల్గొన్నారు.

# శ్రమ స్వేదానికి సంగీత మకుటం.. వరినాట్లలో జానపద గేయాలు



**బ్రహ్మంగారిమఠం - సూర్య వాస్తవం:** వరినాట్ల సమయంలో పల్లె పొలాల్లో వినిపించే జానపద గేయాలు కేవలం కాలక్షేపానికి సంబంధించినవి కావు. అవి కష్టజీవుల శ్రమకు ఊపిరిగా, పల్లె జీవనానికి సంగీత మకరందంగా నిలుస్తున్నాయి. గంటల తరబడి బురదలో వంగి నాట్లు వేస్తూ శ్రమించే మహిళా కూలీలకు ఈ పాటలు అలసటను మరిపించే ఔషధంలా పనిచేస్తాయి. పొలం గట్టుపై ఒకరు పాట ఎత్తుకుంటే.. నాట్లు వేసే మిగతా కూలీలు గొంతు కలిపి పల్లవిని అందుకుంటారు. చేతులు వేగంగా నాట్లు వేస్తుండగా, పాటల లయ పనిలో ఉత్సాహాన్ని, వేగాన్ని పెంచుతుంది. ఇలా శ్రమకు సంగీతాన్ని జోడించిన పల్లె మహిళలు తమ భావాలను కూడా పాటల రూపంలో ఆవిష్కరించేవారు.

**పల్లె జీవితానికి అద్దం**

వరినాట్ల పాటల్లో భక్తి, జానపద కథలు, సంసార జీవితం, ప్రణయం తదితర అంశాలు కనిపిస్తాయి. పని ప్రారంభించే ముందు ఇంద్రుడు, గంగమ్మ, గ్రామదేవతలను స్మరిస్తూ పాటలు పాడటం ఆన వాయితీ. "పుట్టుటే గౌరమ్మ ఏమేమి కోరుకుంటూ..." వంటి గౌరమ్మ పాటలు మహిళల సంప్రదాయానికి ప్రతీకలుగా నిలుస్తాయి.నాట్లు పూర్తయ్యే వరకు సమయం తెలియకుండా ఉండేందుకు కాటమరాజు, బాలనాగమ్మ వంటి జానపద కథలను గేయ రూపంలో ఆలపించేవారు. అత్తాకోడళ్ల ముచ్చట్లు, బావామరదళ్ల సరసాలు, పల్లె ప్రేమికుల భావాలు కూడా పాటల్లో ప్రతిబింబించేవి. ఈ పాటల ప్రత్యేకత వాటి భాషలోనూ కనిపిస్తుంది. గ్రాంథిక భాషకు దూరంగా అచ్చమైన పల్లె పదాలు, సామెతలు, సహజమైన అంత్యప్రాసలతో కూడిన గేయాలు మట్టి వాసనను, పల్లె సంస్కృతిని ప్రతిబింబిస్తాయి.

**కనుమరుగవుతున్న మట్టి పాటలు**

ఒకప్పుడు సమిష్టిగా నాట్లు వేస్తూ గొంతు కలిపి పాడిన కూలీలు.. నేడు యంత్రాల వినియోగం పెరగడంతో పొలాల్లో తక్కువగా కనిపిస్తున్నారు. జానపద గేయాల స్థానాన్ని డీజేలు, మొబైల్ ఫోన్ల శబ్దాలు ఆక్రమిస్తున్నాయి. తరతరాలుగా నోటి మాటగా సంక్రమించిన ఈ మట్టి పాటలు క్రమంగా కనుమరుగయ్యే పరిస్థితి నెలకొంది.

వరినాట్ల పాటలు కష్టజీవుల స్వేదధారలకు కావ్యరూపాలు. ఈ అమూల్యమైన జానపద సంపదను విశ్వ విద్యాలయాలు, సాంస్కృతిక సంస్థలు, పరి శోధకులు చొరవ తీసుకుని రికార్డు చేసి భద్రపరచాలి. పల్లె పొలాల్లో పుట్టిన ఈ మట్టి పాటలను సేకరించి భావితరాలకు అందిం చడం మనందరి బాధ్యత.



వ్యాసరచన: బొల్లు రామమోహన్, రచయిత, పోరుమామిళ్ల.

# స్థానిక సంస్థల ఎన్నికలపై అవగాహన

**- ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి : సీఐ చాంద్ బాషా**



**చెన్నూరు- సూర్య వాస్తవం:** జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, ఐపీఎస్ ఆదేశాల మేరకు చెన్నూరు సీఐ చాంద్ బాషా ఆధ్వర్యంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో చెన్నూరు మండలం కనపర్తి గ్రామంలో గ్రామసభ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎన్నికల సమయంలో ప్రజలు పాటించాల్సిన నియమ నిబంధనలు, శాంతిభద్రతల పరిరక్షణ, ఎన్నికల ప్రక్రియలో ప్రతి ఒక్కరి బాధ్యతలపై సీఐ వివరించారు. ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా, ప్రశాంత వాతావ రణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ పోలీసు, ఎన్నికల సిబ్బందికి సహకరించాలని చాంద్ బాషా సూచించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడవద్దని, ఓటర్లను ప్రలోభాలకు గురిచేయడం, బెదిరించడం, వివాదాలకు దారితీసే చర్యలకు పాల్పడటం వంటి వాటికి దూరంగా ఉండాలని స్పష్టం చేశారు. అలాగే గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఎవరూ వ్యవహరించరాదని, ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా సంయమనం పాటించాలని కోరారు. ఇతరులపై అనవసర ఆరోపణలు, పుకార్లు ప్రచారం చేయకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి ఓటరు ఎలాంటి ఒత్తిడి, ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సీఐ సూచించారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా సాగేందుకు ప్రజల సహకారం ఎంతో అవసరమని తెలిపారు. గ్రామంలో ఎవరైనా చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు గుర్తిస్తే వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో పోలీసు శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ప్రజల్లో ఎన్నికల నిబంధనలపై అవగాహన కల్పించడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని సీఐ చాంద్ బాషా తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని ఆయన పిలుపునిచ్చారు.

# రాహుల్ గాంధీ భారతదేశ ప్రధాని కావాలి

**-హజరత్ జమానుల్లా బాబా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు**





**రాయచోటి-సూర్య వాస్తవం:** రాయచోటి పట్టణంలోని పాత రాయచోటి ఈద్గా వెనుక వైపు వెలసి ఉన్న అతి పురాతనమైన దర్గా హజరత్ జమాలుల్లా బాబా ఉరుసు సందర్భంగా రాయచోటి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆర్ అమీర్, పట్టణ అధ్యక్షుడు బాబా సర్దార్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు, పార్లమెంటు సభ్యుడు రాహుల్ గాంధీజీ భారత దేశ ప్రధానమంత్రి కావాలని కోరుతూ మంగళవారం దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. బిజెపి కేంద్ర పాలనలో దేశ ప్రజలు అనేక సమస్యలతో సతమత అవుతున్నారని, సామాన్యమైన వ్యక్తి జీవించాలంటే కష్టంగా ఉందని భారతదేశానికి పట్టిపీడిస్తున్న శని గ్రహాన్ని పారదోరాలని వారు కోరుకున్నారు. ఖాదర్ ఖాన్, అమీర్ భాష, మస్తాన్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కదలలేని స్థితిలో ఓటరు ఇంటి వద్దే హియరింగ్



**ప్రొద్దుటూరు - సూర్య వాస్తవం:** మంగళ బాలమ్మ 90 సంవత్సరాల వయోవృద్ధురాలు, బకరాపేట నివాసి, కదలలేని స్థితిలో మంచానికి పరిమితమయ్యారు. ఎన్నిక సంఘం ఆదేశాలు మేరకు స్పెషల్ ఇంటెన్షవ్ రెవిజన్ జరుగుతున్న విషయం తెలిసిందే. పేరులో పొరపాటుందని హియరింగ్ హాజరుకమ్మని ముందుగా నిర్దేశించిన పురపాలక సంఘం కార్యాలయానికి అందరితోపాటు బాలమ్మకు కూడా నోటీ సులు జారిచేసారు కమీషనర్ తూతిక శ్రీనివాస విశ్వనాథ్. అయితే అనారోగ్యం దృష్ట్యా బాలమ్మ రాలేదని కుటుంబ సభ్యులు ద్వారా తెలుసుకున్న కమీషనర్ శ్రీనివాస విశ్వనాథ్ 2వ వార్డు, బకరాపేటలో ఉంటు న్న ఓటరు బాలమ్మ ఇంటికి వెళ్లి వివరాలు నమోదు చేసారు. సందర్బంగా కమీషనర్ మాట్లాడుతూ ప్రతి ఓటరు తమకు ముఖ్యమని మంచానికి (బెడ్ రిడెన్) ఓటర్లు అనారోగ్యంతో హియరింగుకి హాజరు కాలేకపోతే అధికారులే ఇంటికి వెళ్లి ఓటరు వివరాలు నమోదు చేస్తామని శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు. కమీషనర్ వెంట బూత్ లెవెల్ అధికారి దీప్తి ఉన్నారు.

# ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తున్న ఐదుగురు నిందితుల అరెస్ట్

**- నిందితుల నుంచి 10 లక్షలు విలువ చేసే ఆరు ఎర్రచందనం దుంగలు షిఫ్ట్ కారు స్వాధీనం**

**అన్నమయ్య బ్యూరో -సూర్య వాస్తవం:** చిత్తూరు జిల్లా పెనమలూరు మండలానికి చెందిన దయ, అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండలానికి చెందిన రామాంజనేయులు, రాజశేఖర్, లోకేశ్వర, నాగార్జున లను నిందితులుగా మీడియా ముందర ప్రవేశపెట్టిన డిఎస్పి కృష్ణమోహన్.




PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS ADDRESS : H/No C/ 33 Near Ring road Cattamanchi school opposite Kurnool ANDHRAPRADESH-518001,CELL : : 9885404140 ( ASSOCIATE EDITOR -Mohammad Shafi Ahamad 9948461699 )